# తానా పత్రిక

TANA
Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

## Telugu Association of North America

❖ Volume - 31 ❖ Issue - 3 ❖ March 2024



# We congratulate

# TANA

## on it's
## Successful completion of
# 22nd National Conference

A real estate investment firm that prides itself on expanding your investment portfolio while standing firm on our commitment to grow with you.



ilan™

**Chowdary 'Charlie' Yalamanchili, President**

www.ilaninvestments.com • charlie.yalamanchili@ilaninvestments.com

(281) 444-1585 Phone • (832) 415-0333 Fax

4420 Cypress Creek Parkway • Houston, TX 77068

EQUAL HOUSING OPPORTUNITY

Volume-31 Issue-3
March 2024


*


*Editor*
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

*Associate Editor*
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com


*


The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.


# TELUGU ASSOCIATION OF NORTH AMERICA


A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732
26233 Taft RD, Novi, MI 48374


# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


*President*
**Niranjan Srungavarapu**
(248) 342-6872; president@tana.org

*Executive Vice President*
**Naren Kodali**

*Executive Vice President*
**Naren Kodali** ;
evp@tana.org

*Immediate Past President*
**Anjaiah Chowdary Lavu**
(770) 235-2709

*Secretary*
**Kasukurthi, Venkata (Raja)**
secretary@tana.org

*Treasurer*
**Bharath Maddineni**
treasurer@tana.org

*Joint Secretary*
**Koganti Venkat**
jointsecretary@tana.org

*Joint Treasurer*
**Sunil Pantra**
jointtreasurer@tana.org

*Chairman, Board of Directors*
**Dr. Nagendra Srinivas Kodali**
bodchairman@tana.org




ముఖచిత్రం: వసంతం
చిత్రకారుడు: వడ్డాది పాపయ్య

ఉచిత మెగా కంటి వైద్య శిబిరం
10



యండమూరి వీరేంద్రనాథ్ సీరియల్



వెన్నెల్లో ఆడపిల్ల - 5
16



తానా ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్
14

వంశీ - ఏవో కొన్ని గుర్తుకొస్తున్నాయి




శ్రీ కనకమాలక్ష్మి రికార్డింగ్ డాన్స్‌ట్రూప్ - 1
26

## ఇంకా...

Editorial ... 05

TANA President's Message ... 08

TANA Foundation Donation Form ... 12

ఉయ్యూరు రోటరీ క్లబ్ సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం ... 10

తానా ఆధ్వర్యంలో పిట్స్‌బర్గ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్ ... 14

కథ - కుర్రుపోట్ల పుణ్యతిథి
- చింతకింది శ్రీనివాసరావు ... 36

కవిత - ఒక అసంకలిత దుఃఖం
- బాలసుధాకర మౌళి ... 45

జ్ఞాపకాలు
మృదంగఫల ముచ్చట్లు
- ఎ. జగన్నాథ శర్మ ... 46

తెలుగు సినిమా చూపు ఉత్తరాంధ్ర వైపు!
- జలపతి & శ్రీ అట్లూరి ... 50



# సంపాదకీయం

తానాపత్రిక పాఠకులకీ, సభ్యులకీ అందరికీ ఉగాది, శ్రీరామనవమి శుభాకాంక్షలు.

ఈ సాంకేతిక యుగంలో కాలం నడక మర్చిపోయింది. అన్నీ వేగంగా పరిగెడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా గత సంవత్సరంలో వచ్చిన అలజడులూ, యుద్ధాలూ కొనసాగుతూనే ఉన్నాయి. మనం కూడా వాటికి అలవాటుపడిపోయాం. యుద్ధం అంటే- వాటి బాధితులు తప్పించి మిగతా అందరూ తేలిగ్గా తీసుకునే కాలంలో నడుస్తున్నాం. కనీసం ఈ ఏడాదైనా యుద్ధాలూ అవీ సమసిపోయి మామూలు స్థితికి రావాలని ఆశిద్దాం.

నూతన సాంకేతిక ప్రగతి మనందరికీ అన్నీ అందుబాటులో, ముఖ్యంగా సమాచారం వంటివి అందుబాటులో ఉండేలా చేసింది.

ఒకప్పుడు ల్యాండ్ లైన్ ఫోన్ వుంటేనే గొప్ప; ఇప్పుడు ప్రతీ ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోను ఉంటోంది. సమాచార భట్వాడా, మంచి, చెడు అన్నీ అందరికీ చాలా వేగంగా చేరుతున్నాయి.

ఈమధ్య కర్ణాటక సంగీత విద్వాంసుడు శ్రీ టి.ఎం. కృష్ణ పై పలు విమర్శలు వచ్చాయి. కారణం మద్రాస్ మ్యూజిక్ అకాడమీ సంగీత కళానిధి అవార్డును ప్రతిభావంతుడైన టి.ఎం. కృష్ణకి ఇవ్వడం. దీనిపై కొంతమంది చేసిన విమర్శలు చేసారు. దానిపై పలు చర్చలూ జరుగుతున్నాయి. సంగీతాన్ని పక్కనబెట్టి వేరే అంశాలపై అందరూ స్పందిస్తున్నారు. ఈ రచ్చ ఎప్పటికి తగ్గుముఖం పడుతూందో తెలీదు.

అభినందనలతో...

సాయి బ్రహ్మానందం


ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# Telugu Association of North America

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# TANA Member Benefits








## Car Rentals

**Enterprise and National Car Rental**
Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates-Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:**
Corporate Account# 7901-4243-4
Upto 60% off

**Mattress Firm:** Corporate Account#13081634
Upto 65% off
Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928
10% Discount on All tires
Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956
15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634
15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246
15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285
25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM
Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776
Upto 30% off car parts and accessories
Tax Exempt



**Niranjan Srungavarapu**
TANA, President



**Ashok Babu Kolla**
TANA, Secretary

We believe members are heart for our organization and we will continuously strive to provide more benefits for our members. Should you have any questions regarding this benefits,

**Please feel free to call Ashok Kolla @ 1-270-293-0003**

# President's Message



**NIRANJAN SRUNGAVARAPU**
***President***

తానా సభ్యులకీ, కార్యవర్గానికీ, పాఠకులకీ ఉగాది, శ్రీరామనవమి శుభాకాంక్షలు.

తానా కొత్త కార్యవర్గం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆయా కమిటీలు కొత్త కార్యక్రమాలు, ప్రణాళికలు తయారుచేసుకుని కార్యాచరణకి సిద్ధమవుతున్నారు.

వచ్చే వేసవిలో పిల్లలకి 'సమ్మర్ క్యాంప్స్', వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

క్రితం ఏడాది తానా తరపున ఎన్నో కార్యక్రమాలు విజయవంతంగా జరిగాయి. ఆ ఒరవడినే అనుసరిస్తూ ఈ **2024** సంవత్సరంలో వివిధ నూతన కార్యక్రమాలు చేయాలన్నది మా ఆకాంక్ష, ఆశయమూ.

ఈ సారి నా ఇండియా పర్యటనలో భాగంగా అక్కడ ఏ ఏ కార్యక్రమాలు చెయ్యాలి అని ఒక ప్రణాళిక తయారుకాబోతోంది.

ఇంకా తానా ఫౌండేషన్ ద్వారా కూడా తెలుగు రాష్ట్రాల్లో వివిధ సహాయ కార్యక్రమాలు నిర్వహించబోతున్నాము.

ప్రతి నెలా తానా ప్రపంచ సాహిత్య వేదిక నిర్వహిస్తున్న పలు సాంస్కృతిక, సాహిత్య కార్యక్రమాలకి విశేషమైన స్పందన లభిస్తోంది.

మరలా వచ్చే నెల కలుసుకుందాం!

అభినందనలతో...

మీ
నిరంజన్ శృంగవరపు

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________________________________

Address: ___________________________________________________________

Email Address:______________________________ Phone:______________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: _____________________________________________________

Billing Address: ________________________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*
**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***

# Telugu Association of North America

## ఉత్తర అమెరికా తెలుగు సంఘము

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org

# TANA MATRIMONY
# SPECIAL EVENT TO FIND YOUR
# SOULMATE / LIFE PARTNER

**Place : Orlando, Florida**

**Date: June 22 & 23, 2024**

**Please reserve your calendar**

**Please send Pre - Registration with details to**
**tanamatrimony_specialevent2024@tana.org**
**( Full Name, Phone Number, Email Id, and Address )**

***This event is only for Telugu bride/ groom born or brought up in USA (Age 22 and above) and their families***

Event Includes Profile Matchings,
One to One Meetings, and Special Evening with
Ballroom Dances and Programs
(Details Coming Soon...)

**For more information:**

**Niranjan Srungavarapu**
**TANA President**
**(248 342 6872)**

**Sreenivas Jarugula**
**Specal Event Coordinator**
**(TANA Ex Board of Director)**
**(407 267 7595)**

Special Event Advisors

**Dr Prasad Thotakura**
**TANA Past President**
**(817 300 4747)**

**Murali Vennam**
**TANA Board Secretary**
**(817 965 2500)**

**Sashikant Vallepalli**
**TANA Foundation Secretary**
**(917 459 2885)**

**Pre-Registration Last Date March 31st, 2024.**

# ఉయ్యూరు రోటరీ క్లబ్ సహకారంతో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా, బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో తానా ఫౌండేషన్ చైర్మన్ శశికాంత్ వల్లేపల్లి ఉయ్యూరు రోటరీ కంటి ఆసుపత్రి సహకారంతో రాజా కసుకుర్తి దాతృత్వంతో మార్చి 10వ తేదీన కమ్యూనిటీ హాలులో ఉచిత మెగా కంటి శిబిరాన్ని నిర్వహించి కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, కళ్ల అద్దాలు సిఫారసు చేశారు.

ఈ సందర్భంగా కమ్యూనిటీ హాల్ ఆవరణలో రంగన్నగూడెం రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ కార్యదర్శి, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ల వెంకట గోపాలకృష్ణా రావు అధ్యక్షతన గ్రామస్తులు, లబ్ధిదారులతో సభ నిర్వహించారు. ఈ సభలో ఆళ్ల వెంకట గోపాలకృష్ణా రావు మాట్లాడుతూ తానా ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో 20వేల మందికి ఇప్పటికే ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, పదివేల మందికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయడం ముదావాహం అని రాబోయే రోజుల్లో వీటితోపాటు రంగన్నగూడెం, వీరవల్లి గ్రామాల్లో రైతుల మెరిట్ పిల్లలకు స్కాలర్‌షిప్‌లు అందించాలని రాజా కసుకుర్తికి సూచించారు.

తానా మాజీ అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి మాట్లాడుతూ, విద్య మన పిల్లలకు ఆస్తి అని, గ్రామాల్లో తమ పిల్లలకు ప్రాథమిక స్థాయిలో మంచి విద్యాబుద్ధులు నేర్పిస్తే భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలు సాధించడానికి అవకాశం ఉంటుందని తెలియ జేశారు.

తానా కార్యదర్శి రాజా కసుకుర్తి మాట్లాడుతూ 2023-25 కాలంలో తానా తరపున రైతులకు అవసర మైన వ్యవసాయ పరికరాలు, రక్షణ కిట్లు, లాభసాటి




ఉత్తర అమెరికా తెలుగు సంఘము | తానా ఫౌండేషన్
In Association with
ROTARY HOSPITAL VUYYURU
ఉచిత మెగా
కంటి




E
F P
T



వ్యవసాయం మీద వ్యవసాయ సదస్సులు నిర్వహించడానికి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు.

ప్రముఖ కంటి శస్త్రచికిత్స నిపుణురాలు డాక్టర్ గొట్టుముక్కల వాసవి మాట్లాడుతూ షుగర్ వ్యాధి, రక్తపోటు ఉన్నవారు రెగ్యులర్‌గా కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని, లేకుంటే భవిష్యత్తులో చాలా ప్రమాదమని, చూపు కోల్పోయే అవకాశం ఉందని, ఉచిత కంటి వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకొని అవసరమైన శస్త్రచికిత్సలు కంటి అద్దాలు ఉచితంగా పొందాలని సూచించారు.

ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, ఎంపీటీసీ పుసులూరు లక్ష్మీనారాయణ, ఆర్ఆర్‌డిఎస్ అధ్యక్షులు తుమ్మల దశరథరామయ్య, డా॥ కసుకుర్తి లీలాకాంత్ తదితరులు ప్రసంగించారు..

అనంతరం తానా సంస్థ ద్వారా సేవలందిస్తున్న తానా మాజీ అధ్యక్షులు లావు అంజయ్య చౌదరి, తానా కార్యదర్శి రాజా కసుకుర్తి, రోటరీ ద్వారా సేవలందిస్తున్న డాక్టర్ గొట్టిముక్కల వాసవి, ఆర్మీ ద్వారా దేశానికీ సేవలందిస్తున్న డాక్టర్ కసుకుర్తి లీలాకాంత్, ఆర్ఆర్‌డిఎస్ ద్వారా సేవలందిస్తున్న ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావును గ్రామ ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించి మెమెంటోలు అందచేశారు..

ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు కసుకుర్తి వేణుబాబు, మొవ్వా వేణుగోపాల్, కసుకుర్తి అర్జునరావు, కనకవల్లి శేషగిరిరావు, మందపాటి రాంబాబు, ఆలపాటి శ్రీనివాసరావు, ఆళ్ల గురవయ్య, ఆశా వర్కర్లు పి. తేజస్విని, ఎం. జాస్మిన్‌రాణి, ఎం. నాగలలిత, రోటరీ సిబ్బంది ఎల్.డి ప్రసాద్, టి. పవన్‌కుమార్, వై.వి. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ మెగా కంటి వైద్య శిబిరంలో రంగన్నగూడెం చుట్టుపక్కల గ్రామాల నుంచి 200 మంది సేవలు వినియోగించుకున్నారు.


ONE OF A KIND, WORLD-CLASS
VILLA PROJECT AT THE MOST EMERGING
LOCATION, KAPULUPPADA, VISAKHAPATNAM.
JUST 7 KMS FROM IT HUB
₹3.1 cr* onwards
Possession by April 2024
62 High-end villas
Villas ranging from 4,002 sq. ft. to 7,435 sq. ft.
11 Acres, 73% Green & open spaces
Tennis, Basket ball, Shuttle courts & Cricket pitch
32,000 sq. ft. clubhouse
Play areas & Outdoor fitness station
*T&C Apply
Scan the code to download our brochure
For more details contact
+91 96903 88888
Kapuluppada, Visakhapatnam
Contact@villaasam.com
Visit www.villaasam.com
VILLAASAM
BY
AUGMENTED REALTY

# తానా ఆధ్వర్యంలో పిట్స్‌బర్గ్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్స్




పి.ఐ.సి.ఎల్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం శీతాకాలంలో నిర్వహించే పిట్స్‌బర్గ్ ఇండోర్ క్రికెట్ టోర్నమెంట్, ఈ సంవత్సరం కూడా సురేష్ రచ్చ పర్యవేక్షణలో జనవరి 12, 2024 నుండి మార్చి 9, 2024 వరకు నిర్వహించడం జరిగినది. మార్చి 9, 2024న రేంజర్స్ వర్సెస్ ఆల్ఫా క్రికెట్ జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌కి ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) స్పాన్సర్‌గా వ్యవహరించింది. మహిళా దినోత్సవం రోజు జరిగిన ఈ ఫైనల్ మ్యాచ్ బహుమతుల ప్రధానోత్సవంకు శిల్ప బోయిన, ప్రియ బావినేని, ధనశ్రీ మేక వ్యాఖ్యాతలుగా వ్యవహరించారు. ఫైనల్ మ్యాచ్‌లో ప్రథమ, ద్వితీయ విజేతలకు ఈ మ్యాచ్‌కు విచ్చేసిన ఆటగాళ్ల సతీమణులచే ట్రోఫీ, నగదు బహుమతులను అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఫైనల్ మ్యాచ్‌కు స్పాన్సర్ గా వ్యవహరించిన తానా ప్రస్తుత కార్యవర్గానికి- ప్రెసిడెంట్: నరేన్ కొడాలి, రీజినల్ కో-ఆర్డినేటర్: వెంకట్ సింగు, సెక్రటరీ: రాజా కసుకుర్తి మరియు రవి పొట్లూరి, స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్: నాగ పంచుమర్తిలకు శ్రీ అట్లూరి, సునీల్ పరుచూరి, సాయి పాపినేని, సాయి అక్కినేని, హేమంత్ రాయల, అవినాష్ ముళ్లపూడి, రవి కూరపాటి పి.ఐ.సి.ఎల్ ఆర్గనైజింగ్ కమిటీ తరపున ధన్యవాదములు తెలిపారు.




Telugu Association of North America


Telugu Association of North America
400
700




Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
PICL WINNERS
700
Est. 1977
www.tana.org


400
700

సీరియల్-౯



# వెన్నెల్లో ఆడపిల్ల

## యండమూరి వీరేంద్రనాథ్



6

> **జరిగిన కథ**
> వెన్నెల్లో ఆడపిల్ల ఇచ్చిన క్లూతో క్లూతో ఫోన్ నెంబరు కనుక్కుని, ఆమె హోటల్ హరిప్రియలో ఉందని అక్కడికి వెళ్లిన రేవంత్ ఒక హత్య కేసులో ఇరుక్కుంటాడు. పోలీస్ స్టేషన్‌లో రేవంత్‌ని విడిపించిన వెన్నెల్లో ఆడపిల్ల సారీ చెపుతుంది. తన ఇంటి ఫోన్ నెంబరు కనుక్కోవడానికి మరో క్లూ ఇస్తుంది. తనను కలుసుకోవాలంటే వెంటనే బయల్దేరి క్లాక్ టవర్ దగ్గరకి వస్తే కనిపిస్తానని చెపుతుంది. కానీ రేవంత్ ఆమెని కలుసుకోలేకపోతాడు. ఫోన్ నెంబరు కూడా కనుక్కోలేకపోతాడు. రేవంత్ రాసిన 'చదరంగం ఆడటం ఎలా?' అనే పుస్తకం పేరా సైకాలజీ చదివానని చెప్పకునే సీతారాం తనకు అంకితం ఇమ్మని అడుగుతాడు.

ఆరోజుల్లో ఇంటింటికీ టి.వి.లు లేవు. ఆరోజు ఎలక్షన్ రిజల్ట్స్ వచ్చాయి. ఫోన్ చేసినవారికి విసుగూ, విరామం లేకుండా ఎన్నికల రిజల్ట్సు చెపుతూ ఉన్నారు ఆపరేటర్లు. సులోచన ఆరోజు లోకల్ అసిస్టెన్స్‌లో ఉంది. బోర్డు బిజీగా ఉంది. కారణం తెలీదు. కారణం లేకుండానే ఒక్కోరోజు ఎందుకో పని ఎక్కువ ఉంటుంది. దానికితోడు ఆమె మూడ్ ప్రొద్దున్నించీ బావోలేదు. ఎవరో ఫోన్ చేసి నెంబరు ఇమ్మన్నారు. ప్రయత్నించి అది ఎంగేజ్డ్ రావడంతో, "నెంబర్ బిజీ సార్," అంది. కొంచెంసేపయ్యాక మళ్లీ అదే నెంబర్ ఆమెకి లాండ్ అయింది. రెండోసారి ప్రయత్నంచేసి విఫలమై, "నెంబర్ ఫాల్టీ అనుకుంటాను సర్," అంటూ డాకెట్ ప్రిపేర్ చేయటానికి ఆయత్తమతూ ఉంటే, "అనుకుంటానంటావేమిటి? సరిగ్గా చెప్ప లేవా?" అని అవతల్నుంచి కటువుగా వినిపించింది. ఆమె వస్తూన్న కోపాన్ని దిగమింగుకొంది.

ఎక్ఛేంజిలో అమ్మాయిలు నేర్చుకునే మొదటి పాఠం ఓర్పు కోల్పోకుండా ఉండటం. సబ్‌స్క్రైబర్ మన 'యజమాని' అన్న ధోరణిలో మాట్లాడాలనీ, అవతలి వ్యక్తి నోరు జారినా నవ్వుతూ సహనంతో జవాబు ఇవ్వాలనీ ట్రైనింగులో చెప్పబడుతుంది.

"గొప్పవాడు కానీ - సామాన్యుడు గానీ ఎవరైనా అతను మన కష్టమరు. ఎంతో ముఖ్యమైన విషయాన్ని అవతలి వ్యక్తికి ఫోన్‌లో చెప్పాలని ప్రయత్నించీ ప్రయత్నించీ విఫలుడై మన సాయం కోరుతున్నాడు. ఆ విషయం ఆనందం కావొచ్చు- విషాదం కావొచ్చు. కోపం-విచారం, నిస్పృహ-ఆశ-నిరాశ ఏదైనా కావొచ్చు.

మనకు జీతమిస్తున్న యజమాని...

ఇరిటేషన్-ఫ్రస్ట్రేషన్ కలిసిన డెస్పిరేషన్లతో ఉన్నప్పుడు మర్యాదగా చిరునవ్వుతో జవాబివ్వటం మన విధి."

అని ఒక ఆపరేటరు గేయం కూడా వ్రాసుకుంది. సులోచన అదే ఓర్పుతో, "నెంబర్ ఫాల్టీయే సార్! రిపోర్టు చేస్తాను," అన్నది.

"మరి ముందు ఎంగేజ్డ్ అని ఎందుకన్నావ్?"

"అపుడు ఎంగేజ్డ్ టోన్ వచ్చింది."

"అందుకని రెండుసార్లు చెయ్యాలన్నమాట. పనీపాట లేనివాళ్లందరూ అక్కడ చేరేరు."

సులోచన ఎర్రబడ్డ మొహంతో, "మర్యాదగా మాట్లాడండి," అంది.

"ఫోన్లలో '...వాళ్లతో' మర్యాదేమిటి?" ఓ బూతు మాట ఉపయోగిస్తూ అన్నాడు. అతడామాట అనేసరికి ఆమె ఆవేశంతో వణికిపోతూ, "యు సన్నాఫె బిచ్! షటప్," అని అరిచింది. గదిలో ఉన్న మిగతా ఆపరేటర్లు పని ఆపి ఒక్కసారిగా ఆమె వైపు తిరిగారు. ఎప్పుడూ నిగ్రహంగా ఉండే ఆమె మొహం జేగురు రంగుకి తిరిగింది. ఏ క్షణాన్నైనా దుఃఖం చెలియలికట్ట దాటటానికి సిద్ధంగా ఉంది.

సూపర్‌వైజర్ అనుభవం ఉన్నావిడ. సులోచన దగ్గరకొచ్చి భుజం తట్టింది. ఏం జరిగిందని ఎవరూ అడగలేదు. తోటి ఆపరేటర్ మొహం అలా మారిందీ అంటే కారణం అందరికీ తెలుసు. సులోచన అతికష్టం మీద తనను తాను నిభాయించుకుంది. నిజానికి అలాంటి అనుభవాలు కొత్త కాదు. మొదట్లో బాధగా ఉండేది. అనుభవం రాటుదేల్చింది. అరగంట గడిచే

సరికి నెమ్మదిగా ఆ ప్రభావం నుంచి సర్దుకుంది. ఎవరి పనిలో వాళ్లు మునిగిపోయాక ఆమె కూడా యాంత్రికంగా పనిచెయ్యసాగింది.

అసిస్టెన్స్ సర్... నెంబర్ బిజీ సర్... నో రిప్లయి సర్... లైన్ అవుట్ ఆఫ్ ఆర్డర్ సర్...

జీవితమే అవుట్ ఆఫ్ ఆర్డర్... మేడమ్.

*

సరిగ్గా ఆ సమయానికి కరెంట్ పోయి జేమ్స్ ఫోన్‌తో కుస్తీ పడుతున్నాడు. "హలో ఆపరేటర్‌గారా. చూడండీ. మాది సీతారామపురం. మా ఇంట్లో కరెంటు పోయింది. ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ నెంబర్."

"ఇది ట్రంక్ అసిస్టెన్స్."

"ఏమిటీ? ట్రంక్ అసిస్టెన్సా? మరేం చెయ్యాలి?"

"డైరక్టరీ ఎంక్వయిరీకి చెయ్యండి."

"ఆ నెంబరెంతండీ?"

"డైరెక్టరీ చూడండి."


"డైరక్టరీ ఎంక్వయిరీకి చెయ్యాలంటే డైరెక్టరీ చూడాలా? ఇక్కడేమీ కనబడి చావట్లేదండీ. అబ్బెబ్బె మిమ్మల్ని చావమని కాదండీ. ఇక్కడ కరెంట్ లేదు."

"కొవ్వొత్తి వెలిగించి చూడండి."

"మీ మీద కంప్లెయింట్ చేస్తాను... ఏమిటీ చేసుకోమంటారా... నెంబర్ కూడా చెప్తారా... ఆ నెంబర్ చెప్పే బదులు ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ నెంబరే చెప్పొచ్చు కదండీ."

అటు ఫోన్ కట్టయింది. డైరక్టరీలో '198-కంప్లయింట్స్' వెతికి పట్టుకుని చేసేడు. వాళ్లు ఫోనులు పాడయిన కంప్లెయింట్స్ మాత్రమే తీసుకుంటాము గానీ, స్టాఫ్ మీద ఫిర్యాదు అంటే ప్రభుత్వానికి వ్రాయాలన్నారు.

సామదానభేదదండోపాయాల్లో మొదటిదే మంచిదనుకొని అసిస్టెన్సుకి ఫోన్ చేసి కంఠం తీయగా



మార్చుకొని, "హలో చూడండీ, మాది సీతారామపురం. మా ఇంట్లో కరెంట్ పోయింది," అన్నాడు.

"అయ్యోపాపం అలాగా. ఎప్పుడండీ," అంటూ కుశలం అడిగాడు ఆపరేటర్.

వీడెవడో ఇంతసేపటికి మంచివాడు దొరికాడను కొని, "ఓ పదినిముషాలవుతుందండీ," అన్నాడు.

"మీ ఇంట్లోనే పోయిందా? వీధి అంతా పోయిందా?" ఆ వీధి కార్పోరేటర్లా యోగక్షేమం కనుక్కున్నాడు.

"మా ఒక్క ఇంట్లోనే పోయింది."

"సీతారామపురం..."

"అవును. సీతారామపురం."

టెలిఫోన్ డిపార్టుమెంటులో పనిచేసేవాళ్లు మాటల అతివృష్టి లేదా అనావృష్టితో బాధపడుతూ ఉంటారు.

"వాటర్ టాంకర్ పక్కన. కరెంటు ఆఫీసు నెంబరు కావాలా మీకు?"

"అవునండీ."

"197 డైరక్టరీ ఎంక్వయిరీకి చేసి అడగండి," క్లుప్తంగా చెప్పి ఫోన్ పెట్టేసేడు. ఎదురుగా ఉంటే లాగి తందామన్నంత కోపంతో బూతులు తిట్టు కుంటూ 197కి చేసేడు.

"హల్లో. నాకు సీతారామపురం సబ్‌స్టేషన్ నెంబర్ ఇస్తారా?" చిరాగ్గా అడిగాడు.

"ఒక్క నిముషం సార్," మర్యాద నిండిన కంఠంతో ఆపరేటర్ వెతికి నెంబర్ చెప్పింది. మనసులోనే మెచ్చుకుంటూ ఆ నెంబర్‌కి చేసేడు.

"హల్లో సీతారామపురం సబ్‌స్టేషన్?"

"ఆ గదే," అని అవతల్నుంచి బొంగురు గొంతు వినిపించింది.

"చూడండి, మా ఇంట్లో కరెంటు పోయింది. ఇంటి నెంబరూ," అని చెప్పబోతూ ఉంటే, "అయ్య లేడు. ఇంటికి బోయిండు," అన్నాడు అవతలి వ్యక్తి.

"ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంట్ వాళ్లు రాత్రిపూట ఆఫీసుల్లో ఉండకుండా ఇళ్లకుపోతే ఫ్యూజ్ ఎవరేస్తారు?"

"ఏమో. నాకు దెల్వదు."

"ఎవర్ని అడగాలి?"

"నాకు తెల్వదు."

"నాకు తెలవదు అన్న మాట తప్ప నీకింకేమీ తెల్వదా?"

"నాకు తెలవదు."

"నువ్వెవరివి?"

"సీతారామపురం వాటర్ వర్క్స్ వాచ్‌మాన్."

ఫైరింజను నిండా పెట్రోలు తీసికెళ్లి టెలిఫోన్ ఎక్చేంజిని కాల్చేద్దామన్నంత కోపం వచ్చింది. ఈసారి 199కి ఫోన్ చేశాడు. నిముషం గడిచింది... రెండు నిముషాలైంది... ఫోను మోగుతోంది కానీ ఎంత సేపటికి అటువైపు నుంచి ఎవరూ ఎత్తలేదు. రిసీవర్ విసిరికొట్టబోతూంటే ఆపరేటర్ లైనులోకి వచ్చి 'హల్లో' అంది. ఫోన్లో ఇతరుల సంభాషణలు వినబడుతూ ఉన్నాయి.

జేమ్స్ గొంతు పగిలిపోయేలా, "అయిదు నిముషాల్నుంచీ రింగవుతున్నా ఒకరూ ఎత్తరేం? చచ్చారా మీరందరూ," అని అరిచాడు.

"మాకేం వెయ్యి చేతులు లేవు. ఎలా పని చేస్తున్నామో ఒక్కసారి ఇక్కడకొచ్చి చూడండి," అని అంత విసురుగానూ వినిపించింది. జేమ్స్ గతుక్కు మన్నాడు. టెలిఫోన్ స్టాఫు అలా విసుక్కోవటం కొత్త. అతడి కంఠంలో సంస్కారం ఉంది. సంస్కార యుతంగా సభ్యతగా మంచి ఇంగ్లీషులో మాట్లాడే వారంటే ఆపరేటర్లకి ఇష్టమే, అందువల్ల అతడికి ఇప్పటివరకూ ఈ అనుభవం కాలేదు. అయినా అతడు గతుక్కుమనటానికి కారణం అవతల్నుంచి వినబడిన కంఠంలో విసుగు కాదు. ఆ కంఠం...!

అది గుర్తుపట్టి, "హల్లో. మీరా," అన్నాడు.

"ఎవరూ?"

"మాలిషస్ కాల్ ఫోను అబ్జర్వేషన్‌లో ఎలా పెట్టాలని అడిగి వివరాలు తెలుసుకున్నవాణ్ణి."

సులోచన ఆశ్చర్యపోయింది. "ఆ వివరాలన్నీ చెప్పింది నేనే అని ఎలా గుర్తుపట్టారు?"

"ఫ్రీక్వెన్సీనిబట్టి కంఠం గుర్తుపట్టటం నాకు తెలుసు."

"చాలా గొప్ప ఆర్టు అది."

"థాంక్యూ. మీ పేరు?"

"సులోచన," అంటూ డిస్కనెక్టు చేసింది.

మరో అరగంట పనిచేసి డ్యూటీ రిలీవర్‌కి బోర్డు అప్పజెప్పి బైటకొచ్చి లిఫ్ట్ వైపు నడవబోతూంటే, "ఎక్స్‌క్యూజ్‌మీ," అని వెనుక నుంచి వినబడింది.

తలతిప్పి చూస్తే ముప్పై ఏళ్ల యువకుడు అటు వస్తూ, "సులోచనగారూ..." అన్నాడు సందిగ్ధంగా.

"నేనే."

"గుడ్ ఈవెనింగ్, నా పేరు జేమ్స్. రమ్మన్నారుగా. వచ్చేసేను."

ఆమెకి అర్థం కాలేదు. అయోమయంగా అతడి వైపు చూసింది.

అతడామె కంఠాన్ని అనుకరిస్తూ, "మాకేం వెయ్యి చేతులు లేవు. ఎలా పనిచేస్తున్నామో ఒక్కసారి ఇక్కడి కొచ్చి చూడండి అన్నారుగా," అన్నాడు.

ఆమెకి నవ్వొచ్చింది. "ఆ మాట పట్టుకుని ఇంత దూరం వచ్చారా?" అంది.

"కాదనుకోండి. మాలిషస్ కాల్ గురించి సాయం చేసినప్పుడే మీ కంఠం నచ్చింది. అప్పుడే 'ఎక్ఛేంజి చూడటానికి వస్తానండీ' అని అడుగుదామను కున్నాను. కానీ బాగోదని ఊరుకున్నాను. రెండోసారి కూడా ఫోన్లో మీరే తటస్థపడటంతో, ఇది యాదృచ్ఛికం కాదని మనం కలుసుకోవటానికి దేవుడే ఇష్టపడుతున్నా డనుకొని పేరడిగాను. చెప్పేశారు. వచ్చేశాను," అన్నాడు.

ఈ మాటలకి ఆమె అతడి వైపు చూసింది. అతడి మొహం భావరహితంగా ఉంది.

"అలా చూపిస్తే మా సూపర్‌వైజర్ ఏమన్నా అంటుందో ఏమో!"

"పర్లేదులెండి, వెళ్లిపోదాం," అన్నాడు. నిజానికి అతడికి ఆమెని చూడాలనే తప్ప, ఎక్ఛేంజి చూడాలన్న ఆశ ఏమీలేదు.

ఆమె ఒక క్షణం తటపటాయించి, "కొంచెం ఆగండి," అని లోపలికి వెళ్లి పది నిముషాల తరువాత తిరిగి వచ్చి, "రండి," అంది. ఇద్దరూ లోపలికి వెళ్లారు.

గాజు అద్దాల తలుపు తెరుచుకుని అతడు లోపలికి అడుగు పెట్టీపెట్టగానే ఒక నమ్మలేని దృశ్యం చూస్తున్నట్టు నిలబడిపోయాడు. అప్పటివరకూ అతడికి ఎక్సేంజి అన్నా, ఆపరేటర్లన్నా తేలిక అభిప్రాయం ఉన్నది. ఒక మూల బల్ల దగ్గర నలుగురైదుగురు టిఫిన్ డబ్బాల్లో లంచ్ తింటూ ఉంటారనీ, ఇంకో మూల పని చెయ్యకుండా చీరెల గురించి కబుర్లు చెప్పుకుంటూ ఉంటారనీ అతడు అనుకునేవాడు. కానీ ఇక్కడ... దాదాపు యాభైమంది పొడవాటి బల్ల ముందు కూర్చుని కనీసం తల కూడా ఎత్తకుండా... పక్కకి తిరగకుండా... డైరెక్టరీ తిప్పుతూ... నెంబర్స్ డయల్ చేస్తూ... క్షణం కూడా వృధాపరచకుండా పని చేస్తున్నారు. ఏ ఆఫీసులోనూ, ఏ ఫ్యాక్టరీలోనూ కనబడని 'టైమ్‌సెన్స్' అక్కడ కనబడుతోంది.

మరెందుకు ఈ డిపార్టుమెంట్ అంటే జనానికి అంత చులకన? అతడికి ఓ మిత్రుడి మాట గుర్తొచ్చింది. తప్పుడు బిల్లింగ్ వల్ల వేలకి వేలు బిల్లు, ఫోను వాడినా వాడకపోయినా బిల్లులు, ట్రంక్ లైన్సు సరిగ్గా అందకపోవటం, మాటిమాటికి రాంగ్ నెంబర్లు, వర్షం పడితే ఫోను పనిచెయ్యకపోవటం, ముఖ్యంగా ఎంక్వయిరీ కోసమో, నెంబరు కోసమో ఫోను చేస్తే ఎవరూ ఎత్తకపోవటం... ఎందుకలా?

అదే ఆమెని అడిగాడు.

"చాలా తప్పు అభిప్రాయం అది. ఉదాహరణకి ఇదిగో ఈ 199ని తీసుకోండి," అన్నది. దాదాపు ఆరుగురు అమ్మాయిలు అక్కడ పనిచేస్తున్నారు. ముందున్న బోర్డుల మీద లైట్లు వెలుగుతున్నాయి.

ప్రస్తుతం ఈ ఆరుగురూ కష్టమర్లకి సాయం చేస్తున్నారు. కానీ లైట్లు వెలుగుతున్నాయీ అంటే అప్పుడే మరో ఆరుగురు కష్టమర్లు లైనులో ఉన్నారన్నమాట. దీన్నే ‘కాల్ క్యూ సిస్టమ్’ అంటారు. బైట ప్రపంచానికి అర్థం కాని విషయం ఏమిటంటే, ఈ లైనులోకి ఉన్న కష్టమర్లకి ‘ఎంగేజ్డ్ టోన్’ వినిపించదు. టెలిఫోను మ్రోగుతున్న ధ్వనే వినిపిస్తుంది. వాళ్లేమో, ఎవరూ ఫోనెత్తటం లేదేమిటని చిరాకుపడుతూ ఉంటారు. నిజానికి ఆ ‘మోగటానికి’ అర్థం ఏమిటంటే ‘ఆపరేటర్ ఎవరితోనో మాట్లాడుతుంది. తరువాత ఛాన్సు మీదే, కొద్దిసేపు లైన్లో ఉండండి,’ అని. ఇది అర్థం చేసుకోక దురభిప్రాయపడుతూ ఉంటారు.”

“ఆపరేటర్లు హెడ్‌ఫోన్లు పక్కన పెట్టేసి కబుర్లు చెప్పుకుంటూ ఉంటారని నేనూ అదే అభిప్రాయంలో ఉండేవాడిని. బైదిబై మీ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఎవరు?”

ఆమె ఆశ్చర్యంగా, “ఎందుకు?” అని అడిగింది.


“అతడి బదులు నన్ను పెట్టుకోండి. ఈ విషయాలన్నీ జనాలకి అర్థమయ్యేటట్టు చెప్పే బాధ్యత అతడిదే.”

“అతడు మాత్రం ఏం చేస్తాడు? అతడు సమస్యలు అతడివి.”

ఇద్దరూ బైటకు వచ్చారు. లిఫ్ట్ దిగుతుంటే ‘ఎలక్ట్రిసిటీ సబ్‌స్టేషన్ నెంబర్ కనుక్కోవటం గురించి’ తను పడిన తిప్పలు వర్ణించాడు. ఆమెకి నవ్వు ఆగలేదు. నవ్వుతూ ఉంటే బుగ్గమీద చిన్న నొక్కు పడుతుంది. అది ఎంతో బావుంది. ఇద్దరూ బయటకి వచ్చాక, “వెళ్లొస్తాను,” అంది.

“మీ ఆఫీసు కొచ్చిన అతిథులకి కాఫీ కూడా ఇవ్వకుండా పంపించేస్తారా?”

ఊహించని ఈ ప్రశ్నకి ఆమె విస్తుబోయి, వెంటనే నవ్వేస్తూ, “మా కాంటీన్లో తాగితే మీరు ఇక జీవితంలో కాఫీ తాగరు,” అంది.



"అయితే బైటెక్కడన్నా తాగుదాం," అని వాచీ చూసుకుని, "ఈ టైంలో కాఫీ ఏమిటి? మీకోసం ఎవరైనా ఎదురుచూస్తూ ఉంటారా?" అని అడిగాడు. ఆమె లేదనేసరికి, "అయితే కలిసి భోంచేద్దాం," అన్నాడు.

తటపటాయించకుండా ఆమె తలూపింది. అప్పుడు రాత్రి తొమ్మిది కావొస్తుంది. నగరం ఇంకా విశ్రమించటానికి ఉపక్రమించలేదు. అతడు ఆ విశాల మైన వీధుల గుండా మోటార్ సైకిల్ని వేగంగా నడుపుతూ ఉంటే భయం వేసింది. చెబ్దామనుకుంది కానీ మొహమాటం వేసింది.

పట్టుకోవటానికి ఏమీలేదు. అతడి నడుము తప్ప.

7

ప్రియమైన మీకు,

ఇది నేను వ్రాసే మొదటి ఉత్తరం. కాని పోస్ట్ చెయ్యని ఉత్తరాలు ఇప్పటికే ఊహల్లో ఎన్ని వ్రాసేసేనో తెలుసా? అసలీ ఉత్తరంతోపాటు నా ఫోటో కూడా పంపిద్దామనుకున్నాను, కానీ భయపడతారని ఊరుకున్నాను. అయినా నన్ను వెంటనే చూసెయ్యాలని మీ కెందుకంత కుతూహలం? ఫోన్లో మీ కంఠం ఎందుకంత ఆత్రంగా వినిపిస్తుంది? భలే నవ్వొస్తుంది నాకు. ఇంకెంతకాలం? ఇరవైనాలుగు రోజులేగా! అంతవరకూ ఓపిక పట్టలేరూ?

'ఎంకి ఎవ్వరని లోకమెప్పుడైనా అడిగితే ఎలుగు నీడలకేసి వేలుసూపింతు,' అనండి.

నా గురించి చెప్పమన్నారు. ఏం చెప్పను? నింగికి ఎగిరేందుకు రెక్కలే బరువైన పక్షిని నేను. స్నేహితులూ, బంధువులూ, నౌకర్లతో రైల్వేప్లాట్ ఫాం లాంటి మా యింట్లో పుస్తకాలే నా మంచి స్నేహితులు. ఇంద్రనాథ్ కోసం శ్రీకాంత్ ఎన్నిసార్లు చదివానో. శ్రీకాంత్ చదివిన తరువాత అనిపించింది... ప్రతీ కలయికా ఒక విడిపోవటానికి నాంది అని. కలయికనీ విడిపోవటాన్నీ ఒక కర్మగా తీసుకోగలగాలంటే దానికి గొప్ప డిటాచ్మెంట్ కావాలనుకుంటా కదూ.

ఫిలాసఫీకి నిర్వచనం 'విజ్డం ఆఫ్ లవ్' అని చెప్తాడు ప్లాటో. నిజమేనేమో. ఏ విధమైన కోరికా లేకుండా ఉండటం ఫిలాసఫీ కాదు. అన్నీ ఉండి అన్నిటికీ దూరంగా ఉండటం ఫిలాసఫీ. అసలా మాట కొస్తే ప్రేమే వేదాంతం. అరెరె... నాలో ఇంత ప్రేమ ఉందన్న సంగతి నాకు ఇప్పుడే తెలుస్తోంది సుమా? థాంక్యూ. (ఎందుకు చెబుతున్నానో తెలుసుగా).

మైగాడ్. ఏం వ్రాద్దామనుకుని ఏం వ్రాస్తున్నాను?

తెలుగు సరిగ్గా రాదేమో అన్న ఇన్ఫీరియారిటీ కాంప్లెక్స్ని పోగొట్టుకోవటం కోసం మరీ అర్థంలేని తెలుగుని తప్పుల తడకగా వ్రాస్తూ ఉంటాను. ఏమీ అనుకోకండేం.

ఇప్పుడు టైమెంతయిందో తెలుసా? పదకొండున్నర. కిటికీ బైటంతా వెన్నెల. ప్రపంచం నిద్రపోతోంది. నల్లటి రాత్రిని తెల్లటి వెన్నెలలో ముంచి ఆకాశం మీద ఆరేసినట్టు ఉన్నాడు సృష్టికర్త. తెల్లారేసరికల్లా ఈ ఊరి పొలిమేరల్ని దాటాలని పందెం వేసుకొన్నట్టు పరుగెడు తున్నాయి మబ్బులు. సన్నజాజుల మీద పూసిన వెన్నెల చూడటం కోసం కనురెప్పలల్లార్చే సమయం కూడా వృధాపరచకూడదన్న అత్యాశ నాది. అన్నట్టు సన్న జాజులంటే గుర్తొచ్చింది. ఫోన్లో మీ కంఠం విన్నప్పుడల్లా గుప్పెడు సన్నజాజులు గుండెల మీదకు జారిన ధ్వని.

తెల్లారే మద్రాసు రేడియో నుంచి వచ్చే 'తిరుప్పావై' వింటూ, ఇంటి ముందు ముగ్గులేస్తుంటే వంటిని వణికించే లేత చలి చాలా ఆనందంగా ఉంటుంది కదూ. ఆక్స్ఫర్డ్లో కార్తీకమాసాలూ, నవరాత్రి ఉత్సవాలూ ఉండవు. స్నో- ఆటమ్ల మధ్య స్టారమ్లాంటి జీవితం.

కార్తీకమాసంలో తెల్లారుఝామునే అమ్మతో గుడికి వెళ్లటం కోసం స్నానం చెయ్యాల్సి రావటంతో జలుబు. వర్షం వస్తే చాలు జలుబు. అమ్మకి భక్తి ఎక్కువ. నాన్న డబ్బులో మునిగి తేలుతూ ఉంటే, అమ్మ భక్తిలో స్నానం చేస్తూ ఉంటుంది. మరి నాది భక్తి అంటారోలేదో తెలీదు. ఏది ఏమైనా గుడికి వెళ్లటం మాత్రం గొప్ప అనుభూతి. అప్పుడప్పుడు ఒక్కదాన్నే

గుడికి వెళ్తాను. ఒంటరి నక్షత్రాన్ని తోడు తీసుకుని దర్శనానికి వెళ్తూంటే గుండెల్నిండా ఓంకార నాదం.

నడుస్తోంటే దూరంగా మసక చీకట్లో వెన్నెల కుప్పలా శివాలయం. ఏటి ఒడ్డున నీటిపువ్వులాటి జీవితాన్ని, స్వప్నం నుంచి వేరు చేస్తున్నట్టు క్షితిజ రేఖ. వెలుగురేఖల్ని వెదజల్లి తూర్పు ముఖాన్ని ఎరుపు చేస్తూన్న ఆకాశం. ఆ నీరవంలో జంటగా పాడే భరద్వాజ పక్షులు.

మాష్టారూ! అనుభవించాలేగానీ జీవితం ఎంత బావుంటుందో కదూ.

నా రాముని పాదచరణాల పైన విస్తరించిన నిశ్శబ్దం... బుద్ధుని వాల్చిన కనురెప్పల మాటున శాంతి... షెల్లీ భావుకతలోంచీ, రోడెన్ శిల్పాకృతిలోంచీ, బిథోవిన్ రససృష్టికి ఒపేరా థియేటర్లోని ఒంటరి ఆనందాన్ని ఆపాదించుకుని... రవీంద్రుని తాదాత్మ్యత లోంచి మరో ఇంద్రుని నిశ్శబ్దంలోకి, వెన్నెల మైదానాల మీద రెక్కలు దింపేసి మత్తుగా సోలిపోవాలనీ... గులాబీ బావుంది అనటానికి సైన్సు అడ్డొచ్చే ఈ మహానుభావుల్నుంచి దాక్కోవాలనీ అనిపిస్తోంది. మరి కొంతసేపటికి నగరం నిద్రలేస్తుంది. అప్పుడు ఆకాశ మంతా మెటీరియలిస్టు రెక్కలు జల్లేసి, అందర్నీ చూసి నవ్వేసి, ఈ ప్రపంచం నుంచి దూరంగా పారిపోవాలని అనిపిస్తుంది.

చంద్రుడిని ప్రసవించటానికి సంధ్య ప్రసవవేదన పడుతున్న వేళ, ఆరుబైట కూర్చుని టీ త్రాగుతూ 'ఓడ్ ఆన్ గ్రీషియస్ ఆర్న్' చదువుకోవటం గొప్ప అనుభూతి. నేను నిర్మించుకున్న ఈ ప్రపంచం నాది. దీనికి రాణిని నేను. నా ఈ చిన్న సామ్రాజ్యంలోకి మీరెప్పుడు వస్తారు? కనుల వెలుగుల దివిటీల వెలుగుతో మీకోసం ఎన్ని ఊహాహర్మ్యాలు నింపి ఉంచానో తెలుసా? 'I isten to his silent foot steps. He comes. comes. Ever he comes,' అంటాడు రవీంద్రుడు గీతాంజలిలో.

మా యూనివర్శిటీలో హాకిన్స్ అని ప్రొఫెసర్ ఉండేవాడు. జిడ్డు కృష్ణమూర్తి తత్వశోధన గురించి ఆయన చెబుతూంటే గంటల తరబడి వింటూ ఉండి పోవాలని అనిపిస్తుంది. రేవంత్...! మనిషి జీవితంలో ప్రతి కదలికా దేవుడే వ్రాస్తాడని అనుకోవాలంటే అదోలా ఉంటుంది కదూ. మా యూనివర్శిటీకి దక్షిణాన పొడవాటి చెట్లు ఉండేవి. వాటిని 'స్నో లాన్స్' అనేవారు. రాత్రంతా కురిసిన మంచు ఆ కొమ్మల్లో దాక్కొని, కొద్దిగా ఊపితే మంచి ముత్యాల్లా రాలేది. కరెంటు తీగలకి అడ్డు వస్తున్నాయని కొట్టేసినప్పుడు రాత్రంతా ఏడుస్తూనే ఉన్నాను. 'ఎన్ని సరదాల అగరు వత్తులు వెలిగించుకున్నాను. ఎంత కాంక్షా శ్రీగంధమ్ము మైనలదికొన్నను,' అన్నాడు తిలక్.

అన్నట్టూ మనం కలుసుకున్నప్పుడు మొట్ట మొదటిసారి మీరేం మాట్లాడతారు? 'పొట్టేలు పున్నమ్మ చూశారా' అనకండి. రవీంద్రుని పోస్ట్‌మెన్ గుర్తొస్తుంది.

గాలీబ్ చదివారా? 'నిదురించే ప్రియురాలి పెదవుల్ని ముద్దు పెట్టుకున్నాను. ఎంత అందమైన దొంగతనం అది,' అంటాడు. కానీ నాకెందుకో గాలిబ్ కన్నా ఉమర్ ఖయ్యాం నచ్చుతాడు.

ఏమిటీ అమ్మాయి? ఎప్పుడూ తన స్వాప్నిక జగత్తులో నిరంతరం కనకాంబరం పూల కలలు కంటూనే ఉంటుందా-అనుకుంటున్నారా? తప్పు, తప్పు. ఎప్పుడైనా మీరు చెప్పాపెట్టకుండా హఠాత్తుగా మా ఇంట్లోకి అడుగుబెడ్తే, జింబో నగర ప్రవేశంలో హీరోయిన్‌లా జీన్స్ వేసుకున్న ఓ అమ్మాయి అక్కడ మీకు దర్శనమిస్తుంది. కంగారుపడకండి. చిన్న పిల్లనేగా. కృష్ణశాస్త్రి వ్రాసిన పాటలు 'బీటిల్స్' నోట వినాలన్న పెర్వర్టెడ్ వయసులో ఉన్నదాన్ని. నా గదంతా డిస్కోతోనో, టినా ఛార్లెస్ గొంతుతోనో నిండి ఉంటుంది. ఆ పాట మధ్యలో 'మరీ చిన్నపిల్లలా ఏమిటా గెంతులమ్మాయ్' అన్న అమ్మ తిట్లు బీజిమ్స్ వినిపిస్తూ ఉంటాయి. 'ఈ వయసులో గెంతులెయ్యక పోతే తెలుగు సినిమా హీరోయిన్ వయసొచ్చాక చెయ్యమంటావా,' అని అమ్మతో వాదిస్తుంటాను. గెంతులంటే గుర్తొచ్చింది. టీన్బీట్స్ లేటెస్ట్ రికార్డు

‘కమాన్ డాన్స్’ అన్న పాట మొన్నే రిలీజ్ అయింది విన్నారా? నిజంగా డాన్స్ చెయ్యాలనిపిస్తుంది కదూ.

డాన్సులేనా? రేపు పెళ్లాడితే వంట కూడా చెయ్యదా? అన్న అనుమానం వద్దు రేవంత్. నాట్యం చేస్తూనే వంట చేస్తాను. వంటింట్లో కూడా డిస్కో చేస్తూ పోపు మాడబెడుతుందా అని మళ్లీ ఇంకో అనుమానం వద్దు. అలా చెయ్యనని, గృహిణినయ్యాక వదిలేయ బోయే నా జీన్స్ ప్యాంటు మీద వ్రాసిస్తాను. పోతే బెడ్రూమ్ కిటికీ అవతల వెన్నెల్నీ, వెన్నెల్లో స్నానం చేస్తున సన్నజాజుల్నీ చూస్తూ, గదిలో మీ ఊపిరి నిండిన గాలి పీలుస్తూ మిమ్మల్ని మర్చిపోతే మాత్రం క్షమించాలి.

రేపు సోమవారం. మళ్లీ తెల్లారే లేచి కాలంతో పరుగులు తీయాలి. నిద్రరాని మనసు ఎక్కడికో ఎగిరి పోవాలనుకుంటోంది. అక్కడ సన్నజాజులే ఉంటాయో, ఇసుక తిన్నెలే ఉంటాయో జవాబు మీకు తెలిస్తే చెప్పండి. మళ్లీ ఎల్లుండి మీకు ఫోను చేస్తాను. అప్పటిదాకా ఊహల నక్షత్రాల్ని పోగులు పెడితే, అవి ఎగిరి మీ ఇంటి ముంగిట్లో చిరుదివ్వెలుగా వెలుగు తాయి. ఆ వెన్నెల వెలుగులో ఓణీ పరికిణీలతో ఓ పిల్ల... వెన్నెల్లో ఆడపిల్ల.

మనసొక దివ్యానుభూతికి లోనయినట్టూ... ఆలోచనల మీద ఎవరో దేవకన్య మంచి గంధం పూసినట్టూ, అతడు చిత్తరువులా అలానే కూర్చుండి పోయాడు. తరువాత ఓ స్వాప్నిక జగత్తు నుంచి బయటపడినట్టు లేచి హాల్లోకి వెళ్లాడు. తల్లి ఉయ్యాల బల్లమీద కూర్చుని ఏదో కుడుతున్నది. నిశ్శబ్దంగా వెళ్లి కాళ్ల దగ్గర కూర్చొని చిన్నపిల్లాడిలా ఆమె ఒళ్లో మొహం దాచుకున్నాడు.

ఆమె ఆప్యాయంగా కొడుకు జుట్టులోకి వేళ్లు జొనిపి, “ఏమిరా రేవూ అలా ఉన్నావ్?” అన్నది.

అతడు మాట్లాడలేదు. ఆ క్షణం అతడిని చూసిన వారెవరూ అతడో అంతర్జాతీయ ఆటగాడు, పది ఎత్తుల ముందే ఎదుటివాడి ఆటని పసిగట్టగల సమర్థుడనుకోరు. అంతటివాడు తల్లి చీర చెరగులో మొహం దాచుకుని జ్ఞాపకాల ‘తీయటి అశాంతి’ని నెమరు వేసుకుంటున్నాడు.

ఆ అశాంతి శరీరం తాలూకుదేమో అని భయపడి, “వళ్లు బాగానే ఉంది కదరా రేవుడూ” అందామె కంగారుగా.

ఆమె తనని మాటిమాటికి ‘రేవుడూ’ అని పిలవటంతో అతడు ఉక్రోషం చెంది, “నాకీ పేరు పెట్టింది ఎవరమ్మా?” అన్నాడు రోషంగా.

“అప్పట్లో ఎవరికీ సంతానం కలిగినా పేరు పెట్టేది మీ మేనత్తే కదరా,” అన్నది ఆవిడ.

రేవంత్ మేనత్త రచయిత్రి, ఇప్పటికీ పుంఖాను పుంఖాలుగా వ్రాస్తుంది కానీ, కొత్తతరం వచ్చాక ఆవిడవి ప్రచురించటం మానేసేరు ఎడిటర్లు.

“డిమాండు తగ్గిపోయిన రోజుల్లో నేను పుట్టి ఉంటానమ్మా! ప్రపంచం మీద కసంతా ఇలా నా మీద తీర్చుకుని ఉంటుంది,” అన్నాడు.

“అసలేమైందిరా?”

“రేవంత్ అంటే ఏమిటో నీకు తెలుసా?”

“ఏమిటి?”

“గుర్రాలకు ట్రైనింగ్ ఇచ్చేవాడు. ఇహపోతే నువ్వు ముద్దుగా పిలిచే రేవుడూకి అర్థం ఏమిటో తెలుసా? రజకుడు,” అని అక్కణ్నుంచి కోపంగా లేచిపోయాడు.

## 8

రేవంత్ కుర్చీలో కూర్చొని, ఆయన ముందు ఉత్తరాన్ని పెడుతూ కాస్త సిగ్గుతో, “గుడ్ మార్నింగ్ సర్. ప్రొఫెసర్ రామన్ పంపేరు నన్ను. ఇదేమీ క్రిమినల్ కేసు కాదు,” అన్నాడు.

ఆయన నవ్వి, “ఏవీఁ ప్రశ్నలు వేయకుండా మీ పనిచేసి పంపమని రామన్ చెప్పారు,” అన్నారు.

రేవంత్ మరింత సిగ్గుపడ్డాడు. “సారీ సర్. చాలా సిల్లీ పనికోసం మీ కాలాన్ని వృథా చేస్తున్నాను.”

“పర్లేదు, నాకూ హుషారుగా ఉంది. ఈ అమ్మాయి ఎవరో మీకు తెలియదా?”

'ఉహూఁ. కేవలం చేతివ్రాత చూసి నేనా అమ్మాయి వివరాలు తెలుసుకోవాలనుకున్నాను. బైదిబై, మీరు సైకాలజిస్టా?''

''కాదు. కనీసం డాక్టర్ని కూడా కాదు. కేవలం 'గ్రాఫాలజిస్టు'ని మాత్రమే, హాండ్ రైటింగ్‌నిబట్టి మనస్తత్వాన్ని కనుక్కునే శాస్త్రాన్ని గ్రాఫాలజీ అంటారు. హాబీగా ఎవరయినా నేర్చుకోవచ్చు.''

''నాకైతే ఇలాంటి టెక్నిక్స్ ఉన్నాయని కూడా తెలీదు సర్. ప్రొఫెసర్ రామన్ చెప్పారు,'' అంటూ ఆ అమ్మాయి వ్రాసిన ఉత్తరం అందించాడు.

''రేపు రండి. ఎనలైజ్ చేసి ఉంచుతాను,'' అన్నాడు.

రేవంత్ మరుసటిరోజు వెళ్లేసరికి టైపు చేసిన రెండు పేజీల మేటర్ ఆయన అందించాడు.

రేవంత్ ఆశ్చర్యంగా కాగితాలు అందుకుంటూ, ''ఒక చిన్న లెటర్ ఆధారంగా ఇంత అనాలిసిస్సా? నాకు నమ్మశక్యం కాకుండా ఉంది,'' అన్నాడు.

''అక్షరాల సైజు, వాక్య నిర్మాణం, అన్నిటికన్నా ముఖ్యంగా ఉత్తరం పూర్తిచేశాక చివర్లో సంతకం పెట్టేటప్పుడు కనబడే విసుగూ, మర్చిపోయిన వత్తులూ, కొమ్ము దీర్ఘాలూ, భావాల్ని వెలిబుచ్చే విధానం, మొదలుపెట్టినపుడు వ్రాసినంత గుండ్రంగా చివరి వరకూ అక్షరాలు అలానే ఉన్నాయా లేదా అన్నదీ... ఇవన్నీ చూసి మనస్తత్వాన్ని చెప్పవచ్చు. ఒక వ్యక్తితో అయిదు సంవత్సరాలు స్నేహం చేసి కనుక్కున్నదాన్ని, అతడి వ్రాత సాయంతో అయిదు నిముషాల్లో కనుక్కోవచ్చు.''

''నాకూ ఈ ఆర్ట్ నేర్చుకోవాలని ఉంది,'' అన్నాడు రేవంత్.


''ముందు ప్రేమలో విజయం పొందండి. గ్రాఫాలజీదేముంది,'' షేక్ హాండ్ ఇస్తూ అన్నాడాయన.

''...అసలే మీరు బిడియస్తులు, ఆ అమ్మాయిని నెగ్గుకురాగలరా?''

తల మునకలయ్యేటంత ఆశ్చర్యంతో, ''నేను బిడియస్తుడనని ఎలా తెలిసింది?'' అని అడిగాడు.

''విజిటింగ్ స్లిప్ మీద మీ పేరు వ్రాశారుగా. మీ గురించి తెలుసుకోవటానికి ఆ మాత్రం చాలు. అదే గ్రాఫాలజీ,'' అన్నాడు ఆయన నవ్వుతూ.

*(ఇంకా ఉంది)*



# ఏవో... కొన్ని గుర్తొస్తున్నాయి



వంశీ

# శ్రీ కనకమాలక్ష్మి రికార్డింగ్ డాన్స్ ట్రూప్

1

"ఈసారి సినిమా సబ్జెక్టేంటీ?" అన్నారు ఇళయ రాజా.

నా చిన్నప్పుడు పసలపూడిలో ఆడిన పెనుగొండ పాముల నాగేశ్వర్రావు రికార్డ్ డ్యాన్సుల గురించి చెప్పి, "ఆ బ్యాక్‌డ్రాప్‌లో ఒక లవ్‌స్టోరీ. చాలావరకూ పాత పాటలే వాటికి మీ బ్యాక్‌గ్రౌండ్స్," అన్నాను.

"పాత పాటలకి నా బ్యాక్‌గ్రౌండ్సా? ఇలా ఒక తమిళ్ సాంగ్ చేశానే?" అన్నారు.

"అది విన్నాకనే నాకీ ఐడియా వచ్చింది."

"తర్వాత?" అన్నారు.

సితార ఆరార్ అప్పుడు ఒకచోట ఆయన చేసిన మ్యూజిక్ బిట్ గుర్తుచేసి అది పల్లవి, చరణం చెయ్యమన్నాను.

వెంటనే చేసేసి, "తర్వాత?" అన్నారు.

ఆలాపన సిన్మా లవ్‌థీమ్ గుర్తుచేసి, "చరణం," అన్నాను నవ్వుతా.

"అంతా ప్యాచ్ వర్కా ఈసారి?" అంటా ఆ చరణం చేసి, "తర్వాత?" అన్నారు.

స్వాతిముత్యం లవ్‌థీమ్ గుర్తుచేసి దీనికి చరణం చెయ్యమంటే చేసేసినాయన, "ఇది నాక్కూడా బాగుంది. చక్రవాకం," అంటా హార్మోనియం పెట్టె ముందునించి లేచేరు.

పాటల రికార్డింగులవుతున్నాయి.

ఆ సీరియస్ లవ్‌స్టోరీని కామెడీ చేసేస్తుంటే లవ్ ఫీలింగ్‌ని ఈ కామెడీ డామినేట్ చేసేస్తుందా? అనిపించిందిగానీ, అయినా పర్లేదనుకున్నాను.

హీరో రాజేంద్రప్రసాద్, హీరోయిన్ నిశాంత అనుకున్నాకా పబ్లిసిటీ ఆర్టిస్ట్ లంక భాస్కర్‌తో డిజైన్ చేయించేస్తే ఆడియో క్యాసెట్ రిలీజ్ చేసేరా ఎకో రికార్డింగ్ కంపెనీవాళ్లు. వేరే అమ్మాయిని హీరోయిన్‌గా పెట్టమంటూ డిస్కషన్ పెట్టేడు రాజేంద్రప్రసాద్.

అదిచూసి ఇలాక్కాదులే అనుకున్న నేను వాళ్లిద్దర్నీ తీసేసి ఇప్పుడు హీరోగా నరేష్‌ని అనుకున్నాక,

ఇలా ఫోన్ చేశానోలేదో అలా రెక్కలు గట్టుకుని వాలిపోయేడా నరేష్.

విజయనిర్మలగారబ్బాయినన్న అహంగానీ మరేంగానీ లేని ఆ నరేష్, ఇంత లేటుగా నాకెందుకు పరిచయమయ్యేడు అనిపించింది.

అక్కడ్నించి సాయంత్రమైతే చాలు కల్సుకోడమే. వస్తూ అంతా ముద్దుగా 'బబ్లూ' అని పిలిచే దేవులపల్లి కృష్ణశాస్త్రిగారి మనవడ్ని (ఇతని పేరు కూడా దేవులపల్లి కృష్ణశాస్త్రే) తీసుకొచ్చేవాడు. అలా వెన్నెల్లో ఆ మహాబలి పురం వైపెళ్లిపోయేవాళ్లం ఆ లాంగ్ డ్రైవ్‌లో. నరేష్ డ్రైవ్ చేస్తుంటే అతని పక్కన కూర్చున్న నేను, "సినిమా చెయ్యి అంటే సరేనంటా ఒప్పేసుకున్నావ్. కథ అడగ లేదేంటి నరేషూ?" అన్నాను.

నవ్వేసిన బబ్లూ, "మిమ్మల్ని కథ అడగడం ఏంటి?" అంటే, "అవునవును" అన్నాడు.

ఈ కొత్త సినిమా పాటల క్యాసెట్ పెడితే ఒకో పాటా వింటా తెగ సంబరపడిపోతున్నారాళ్లు. నా పక్కకి తిరిగిన నరేషు, "అదేంటో ఇళయరాజా ఏ పాట చేసినా గొప్పగానే వుంటుంది," అన్నాడు.

"నీకే కాదు అందరికీ," అన్న బబ్లూ, "ఈ సినిమా ఎక్కడ తీస్తారు?" అన్నాడు.

"కోనసీమలో వున్న రాజోలు క్యాంప్‌గా పెట్టుకుని చుట్టుపక్కల ఊళ్లు తిరుగుతాం," అన్నాను.

గిండీ దాటి సెయింట్ థామస్ మౌంట్‌లో చర్చ్ ఉన్న ఆ కొండెక్కేకా కారు దిగేం.

ఒక గుట్ట మీద కూర్చుని చంద్రుడ్ని చూస్తా రేపు తియ్యబోయే ఆ 'ఏనాడు విడిపోని ముడివేసెనే' పాటని గుర్తు చేసుకుంటుంటే ఆ రాజోలు గోదావరిలో ఇలాగే పండువెన్నెల జాబిలి, నిండుపున్నమి రాతిరిలో గూటిపడవ. దాంట్లో కూర్చున్న కథానాయిక సీత ముఖంలో పండగ రాత్రిలో వెన్నెల అనుభూతి. ఈ బబ్లూ తాతగారైన ఆ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు బతికుంటే వారి దగ్గరకే వెళ్లి రాయించుకుందునుకానీ సిరివెన్నెల సీతారామశాస్త్రిగారేం తక్కువ రాయలేదు.

"ఏంటి ఆలోచిస్తున్నారు?" అన్నాడు నరేష్.

"ఈ బబ్లూ తాతగారి గురించి," అన్నాను.

"ఆయన్నెన్నిసార్లు కలిశారు?" అన్నాడు బబ్లూ.

"ఒకే ఒక్కసారి జగదాంబళ్ స్ట్రీట్‌లో అనుకుంటాను."

"ఎందుక్కలిశారూ పాట రాయించుకోవడానికా?" అన్నాడు నరేష్.

నవ్వేసిన నేను, "ఇది డబ్భై ఆరులో. ఆ వారమే దిగేను ఊళ్లోకి," అన్నాను.

"అప్పుడు నా వయసెంతా," అంటా ఆ వెన్నెల్లో లెక్కలేసుకుంటున్న బబ్లూ, "మీరు మంచి సీనులాగ చెపుతారు గదా? కొంచెం చెప్పండి మా తాతగారితో మీటింగ్ గురించి," అన్నాడు.

నవ్వేసిన నేను, "నా చెప్పడం మీద నీ నమ్మకానికి థాంక్స్. మనోడు హీరోగా యాక్ట్ చేస్తున్న *కనకమహాలక్ష్మి రికార్డింగ్ డ్యాన్స్ ట్రూప్* కథ చెపుతానంటే వద్దంటున్నాడు. బాగా చెప్పలేనని డౌటేమో!" అన్నాను.

నవ్వేసిన నరేష్, "శాస్త్రిగార్ని కల్సిన ఇన్సిడెంటు చెపుదురూ," అనడంతో ఇక లాగడం మానేసిన నేను, ఫ్లాష్‌బ్యాక్‌ని బయటికి లాగి చెప్పడం మొదలెట్టేను.

సిరిసిరిమువ్వ సినిమా ఆఫీసులో నాలుగు రోజులపాటున్న నాకు ఇంకో ముగ్గురు తగిలేరు. ఆ ఆఫీసు బిల్డింగ్ వెనకాలే వున్న అవుట్‌హౌస్‌ని ఆ ఓనర్స్ అద్దెకిస్తారని విన్నాకా మాట్లాడి అడ్వాన్సిచ్చేసి అందులో దిగేం.

ఇలాగ జరుగుతున్న టైములో ఆ సినిమాకి అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేస్తున్న జయకుమార్ పరిచయం అయ్యేరు.

ఆయన్తో ఆమాటా ఈమాటా మాట్లాడ్తున్నప్పుడు దేవులపల్లి కృష్ణశాస్త్రిగారితో ఆయనకి పరిచయమున్నట్టు తెల్సింది.

"ఔనా... వారి సినిమా పాటలు సరే. పుస్తకాలు కూడా చదివేన్నేను. నన్నోసారి తీసుకెళ్తారా?" అన్నాను.

ఆవేళ సాయంత్రమే వారింటికెళ్లానా జయకుమార్‌తో.

తెల్లటి లూజు బట్టలేసుకున్న శాస్త్రిగారు. ఆయన కంఠం దగ్గర గుడ్డ కప్పివున్న రబ్బరు ట్యూబులాంటి

దేదో వుంది. ఆయన ఊపిరి పీల్చి వదులుతున్నప్పుడు గచ్చుమీద చిన్న బల్లలాంటిది జరుపుతున్న చప్పుడౌస్తుంది.

"కొత్తగా వచ్చిన ఈ అబ్బాయిది మీ ప్రాంతమేనంట గురువుగారూ," అంటా నన్ను పరిచయం చేసేరు జయకుమార్.

కూర్చోమన్నట్టు సైగచేసిన శాస్త్రిగారు ఒక చిన్న స్లిప్ మీదేదో రాసి ఆ జయకుమార్‌కిస్తే దాన్ని నాకిచ్చాడాయన.

"ఏ ఊరు మీది?" అని రాసుందా స్లిప్‌మీద.

"రామచంద్రపురం పక్కనే వున్న పసలపూడి అండి," అన్నాను.

వెంటనే వారి భార్య రాజహంసగార్ని రమ్మని చప్పుడు చేస్తే ఆవిడొచ్చారు. ఒక స్లిప్‌మీద రాసింది ఆవిడకి చూపించేరు.

అది చదివినావిడ, "మీ ఊళ్లో పేర్వేల వారి అమ్మన్నతల్లి తెలుసా?" అన్నారు.

"తెలుసండి. సూర్నాణమూర్తిగారు, అదే పేర్వేల అబ్బాయిగారి భార్య.

"వారి ఇంటిని జేర్చున్న వెలగలోరి ఇంట్లో మేం అద్దెకున్నాం. వారి దొడ్లోని మామిడిచెట్టు కొమ్మలు మా ఇంటివైపుండటంవల్ల కొమ్మలకున్న కాయల్ని డొంకినీతో దుళ్లగొట్టేవోళ్లం. చూస్తున్నాళ్లతో గొడవలు. ఆళ్ల మోటారుసైకిలు బయట మెకానిక్కులెవరికీ ఇయ్యకుండా ఆళ్లే రిపేర్లు చేసుకుంటారండి," అంటా మా యాసలో చెపుతా వుంటే ఆవిడా, శాస్త్రిగారూ సంబరంగా వింటున్నారు.




"కాసేపయ్యాక నా రచనలు ఏమన్నా చదివేవా?" అంటా స్లిప్ మీద రాసేరు.

*ఏటి కవతల ముసలి రావి*
*రావి కివతల దిగుడు బావి!*
*ఇరుకు చీకటి తెరువు, ఇరువురెదురై నిలువ*
*పెదవి విప్పదుతాను, పెదవి విప్పడుతాను*

అంటా అమృతవీణలో ఆ పాట చదువుతుంటే చాలా సంబరంగా చూసేరు నన్ను.

ఆ తర్వాత కాస్సేపటికి ఒకతను పెద్ద గ్రిండిగ్ స్పూల్ టేప్ రికార్డర్ తీసుకొచ్చి ఒక బల్లమీద పెట్టి ఆన్ చేసేటప్పటికి ఆ రికార్డర్లో చక్రం తిరగడం మొదలెట్టింది.

*మావిచిగురు తినగానే*
*కోయిల పలికేనా*
*కోయిల గొంతు వినగానే*
*మావిచిగురు తొడిగేనా*

అంటా వినిపిస్తుంటే చాలా సంబరంగా వింటున్నాను. అలా అది మొత్తమంతా ప్లే అయ్యాకా ఖాళీ స్పూల్ తిరగడం మొదలెట్టింది.

'ఎంత బాగుందీ పాట! ఈ కృష్ణశాస్త్రిగారి సాహిత్యంతోపాటు ఎంత బాగుందీ ట్యూను! అసలే సినిమాలోదో,' అనుకుంటా అక్కడ్నించి బయటికొచ్చేకా తెల్సింది అది విశ్వనాథ్‌గారి దర్శకత్వంలో వస్తున్న కొత్త సినిమా సీతామాలక్ష్మిలోదని. కె.వి. మహదేవన్‌గారు దానికి మ్యూజిక్ డైరెక్టరు.

అంటా నేను చెప్పడం అయ్యాకా సంబరంగా వింటున్నాడా బబ్లూ.

"ఇవేళ టైమయిపోయిందిగానీ రేపెప్పుడన్నా సరదాగా రకరకాల చోట్లకి తిరిగి రాత్రయ్యాకా మంచి హోటల్లో భోంచేద్దాం," అంటా లేచేడు నరేష్.

*

కోడంబాక్కం రైల్వేస్టేషన్ రోడ్‌లో ఆ గోడ మీద సంసారం అదుమిన్ సారం సినిమా పోస్టర్ కనిపిస్తే కారాపమని అద్దం దించి ఆ డబుల్ షీట్ పోస్టర్‌లో ఒక మూలవున్న అమ్మాయిని చూసేను.

నల్లగా పెద్ద కళ్లతో వున్నా మనిషి బావుందనిపించడంతో ఆ సినిమా ఆడుతున్న ఏవీఎమ్ రాజేశ్వరి థియేటర్లోకెళ్లి ఫిల్మ్ చూస్తూ ఆ అమ్మాయి ఎప్పుడొస్తుందా అని ఎదురుచూస్తుంటే వచ్చింది మొత్తానికి.

ఆ చిన్న క్యారెక్టర్ పేరు వసంత. పోస్టర్లో చూసిందానికన్నా బాగుంది.

షో అయిపోయి ఆఫీసుకొచ్చేకా ఎంక్వైరీ చేయిస్తే తెల్సింది ఆ అమ్మాయి పేరు మాధురి. రాజమండ్రి వాళ్లదని. ఆఫీస్‌కి పిలిపించి ఫోటోసెషన్ పెట్టాకా, 'ఈ అమ్మాయే ఈ సినిమా హీరోయిన్,' అనేసుకున్నాను.

పాత సినిమాల్లో విలన్ వేషాలేసే పొడుగాటి ఆ ఆనందమోహన్ని ఆఫీస్‌కి పిలిపిస్తే అసలాయన్నెందుకు పిల్చానని అందరికీ డౌట్లు.

కాస్ట్యూమర్ వీరబాబుని పిల్చి నిక్కరూ, పొడుగాటి చొక్కాకి కొలతలు తీసుకోమని చెప్పి అవి రెడీ అయ్యాకా అతనికి గెటప్ టెస్ట్ చేసి ఫోటో తీస్తే భలేగున్నాడనిపించింది.

"రికార్డింగ్ డ్యాన్స్ ట్రూపువాళ్ల వ్యాన్ డ్రైవర్ మస్తాన్ ఇతనే," అన్నాను. ఆ తర్వాత వెల్ల పాపారావు వేషానికి కోట శ్రీనివాసరావు, సిలోన్ సుబ్బారావుకి రాళ్లపల్లి, పెనుగొండ అబ్బులికి మల్లిఖార్జునరావు, దొరబాబుకి తనికెళ్ల భరణి... ఇలా ఫైనలైజ్ చేసుకుంటూ పోతుంటే, 'రాత్రి భోజనానికెళ్దాం. నేను బబ్లూని తీసుకుని ఆరింటికే వచ్చేస్తా'నంటూ కబురెట్టిన నరేష్ ఐదింటికే వచ్చేశాడు. నన్నెక్కించుకున్నాక, "మనం భోజనం చేసేది రాత్రికిగదా! బీచ్‌లో రత్నవేలు అనేవాడి దగ్గర సుండల్ భలేగుంటది వెళ్లి తిందామా," అంటే బండి స్టార్ట్ చేసేడు.


దారిపొడుక్కీ రకరకాల విషయాలు మాటాడుకుంటున్న మేం వి. శాంతారాం దగ్గర ఆగాం.

"వి. అంటే ఏంటీ?" అన్నాడు నరేష్.

"వంకమామిడి," అన్నాను.

"అదేంటీ తెలుగు పేర్లాగుందీ?" అన్నాడు బబ్లూ.

"ఆయన తెలుగువాడేనంట. ఎప్పుడో నాలుగొందలేళ్ల క్రితం ఆపక్క కెళ్లిపోయిందంటాళ్ల ఫ్యామిలీ.




నాకు శ్రీరమణగారు చెప్పారు. ఎందుకంటే ఆయనింటి పేరు కూడా వంకమామిడే గాకుండా శాంతారామ్‌గారిది వాళ్లూరే అనుకుంటాను," అన్నాను.

స్టన్నయిపోయిన బబ్లూ, "శాంతారాం తెలుగు వాడా!" అన్నాడు.

"ఆనాటి టెక్నికల్ వాల్యూస్‌నీ తన క్రియేటివిటీనీ మిక్స్ చేస్తూ 'ఇండియన్ సినిమాని' మాగొప్ప మలుపులు తిప్పేడు శాంతారామ్. తన అద్భుతమైన ఆలోచనల్తో సంగీతాన్ని ప్రధానంగా పెట్టుకుని తీసిన *నవరంగ్, జనక్ జనక్ పాయల్ బాజే* సినిమాలు ఎంత గొప్పగా వుంటాయి! విశ్వనాథ్‌గారు సిరిసిరిమువ్వ సినిమా తీసేముందు బాంబే నుంచి వాటి ప్రింట్లు తెప్పించుకుని మన సుభాషిణీ ప్రివ్యూ థియేటర్లో వేయించుకు చూసేరంట," అంటుంటే 'ఔనా!' అంటున్నారాళ్లు.

రోడ్డుపక్కన కారాపి ఆ బీచ్‌లోకి నడుస్తున్నాం. అక్కడక్కడా కనిపించిన తెలుగోళ్లు నరేష్‌ని గుర్తుపట్టి పలకరిస్తుంటే నవ్వుతూ చెయ్యూపుతున్నాడు తను.

ఆ చిరిగిపోయిన టీ షర్టూ, ప్యాంటూ వేసుకుని సుండల్ అమ్ముతున్న కుర్రోడి దగ్గరకొచ్చేకా, "వేలూ" అని పలకరిస్తుంటే పరమ క్లోజు ఫ్రెండుకన్నా ఎక్కువగా చూస్తున్నాడు.

ఆ వేలూ స్టీలు డబ్బాలోని సుండల్ చాలా బాగుండడంతో తెగ తినేసేం. మేం తిన్నదానికి పదిహేను రూపాయిలైతే వంద రూపాయిలాడి జేబులో

కూరేసిన నరేష్, "మళ్లీ వస్తాం," అంటా నావైపు తిరిగి "ఇప్పుడెక్కడికీ?" అన్నాడు.

"పేరిస్ బస్టాండ్‌కి," అన్నాను.

"అక్కడేముందీ?"

"పునీదా మురుక్కు."

"సరే," అంటా కారు స్టార్ట్ చేస్తే శాంతారామ్ గురించి కంటిన్యూ చెయ్యడం మొదలెట్టేను.

"ఆ పక్క అమెరికాలో హిచ్‌కాక్‌కన్నా ఈ పక్క కిరస్తామీకన్నా చాలా ప్రయోగాలు చేసేడు శాంతారామ్. సోషల్ ప్రాబ్లమ్స్‌ని మా గొప్పగా చూపించడం ఆయనకే చెల్లింది. చైనా-జపాన్ యుద్ధంలో గాయపడ్డ చైనా సైనికులకి వైద్యం చెయ్యడానికెళ్లిన ఇండియన్ డాక్టర్స్ టీములోని మనిషైన డాక్టర్ కొట్నీస్ జీవితాన్ని సినిమా తీస్తే ఇంటర్నేషనల్ ఫిల్మ్ మార్కెట్‌లో ఎంత సెన్సేషన్ క్రియేట్ చేసిందో తెల్సా?" అన్నాను.

"ఆ సిన్మా పేరేంటీ?" అన్నాడు నరేష్.

"డాక్టర్ కొట్నీస్‌కా అమర్ కహానీ."

ఐరన్ బ్రిడ్జి దాటుతుంటే బయటికి చూస్తున్న నేను మనసూ మాంగల్యం సినిమాలో నాగేశ్వర్రావు జమునలమీద ఇక్కడే తీసిన 'ఏ శుభ సమయంలో ఈ చెలి హృదయంలో' పాట గుర్తుకొస్తుంది. బర్మా బజారు దగ్గర్నించి ఎడంపక్కకి తిప్పిన కారు ఆ పేరిస్ బస్టాండ్లో ఆగేటప్పటికి, ఒకనాడు తెల్లవారుఝామున కోడంబాక్కం ఎలక్ట్రిక్ ట్రైన్‌లో ఎక్కి ఈ బస్టాండ్‌కొచ్చి ఒన్ ట్వెంటీటూ రూటు బస్సెక్కి మొదటిసారి తిరువణ్ణామలై వెళ్లిన జ్ఞాపకాలు, కదల్లేని చలంగారు పడక్కుర్చీలో పడుకుని నవ్వుతా నన్ను చూడ్డం, 'ఇదిగో నాన్నగారూ...' అంటా నేను జోకులెయ్యడం అన్నీ గుర్తొస్తున్నాయి.



పునీద అనే ఆ ముసలి మనిషి దగ్గర మురుకుల రుచి మామూలుగా లేకపోడంతో తెగ తినేసేం. ఇందాకట్లాగే అయ్యింది. తక్కువయినా ఒక వంద రూపాయలా మనిషి చేతిలో పెట్టేసిన నరేష్‌లో దయాగుణాన్ని చూస్తున్నాను.

కారు గేరు మారుస్తా, "ఇప్పుడెక్కడికీ?" అన్నాడు.

"పాండీ బజార్లో బందరుమిఠాయి షాపుకి," అన్నానో లేదో మరి ముందుకి పోనిచ్చేడు కారుని.

శాంతారాం హీరోగా యాక్ట్ చేసిన దో ఆంఖే బారా హాత్ సినిమా వరల్డ్ ఫిల్మ్ మార్కెట్లోనే మాగొప్ప పేరు సంపాయించింది. ఆ శాంతారాంగారి సున్నితమైన మనసుకీ, మానవీయకోణానికీ ఈ సినిమా ఒక పెద్ద గుర్తు.

"ఇండియన్ ఫిల్మ్‌ని కొత్త రూట్‌లో నడిపించిన ఇద్దర్లో ఒకడైన గురుదత్ ఫెమినిస్టు అయితే, ఈ శాంతారాం ఆప్టిమిస్టు," అంటుంటే, "ఆ గురుదత్ తీసిన కాగజ్ కె ఫూల్, మిస్టర్ అండ్ మిసెస్ సినిమాలు చూసేను," అన్నాడు బబ్లూ.

"షాహెబ్ బీవీ ఔర్ గులామ్, ఆర్ పార్ ఎందుకు చూల్లేదూ?" అన్నాను.

"నేనైతే ప్యాసా చూసేను. గ్రేట్ ఫిల్మ్. దాన్ని తెలుగులో కూడా తీసేరు పేరేంటీ?" అన్నాడు నరేష్.

"మల్లెపూవు?"

"ఔను."

కారు పాండీబజార్‌లో వున్న ఆ బందరుమిఠాయి షాపు ముందాపేడు.

పొద్దుటేసింది అయిపోతుంటే మళ్లీ ఇందాకే వేశారంట. "ముదురురంగు బెల్లంపాకంతో మెరిసిపోతున్న ఆ జిలేబీని అలా పట్టికెళ్లిపోయి ఆ చుట్టలు ఇత్తడి కంచంలో పెట్టుకుని కిటికీ ఊచల మధ్యనించి కనిపిస్తున్న చంద్రుడ్ని చూస్తా తినాలనిపిస్తుంది," అనంటుంటే, "మీ వర్ణనల ప్రకారం చెయ్యడం ఇప్పుడు

కుదరదుగానీ," అన్న నరేష్ ఆ పళ్లెంలో జిలేబీ సగానికి పైగా లాగించేసేకా, "ఇప్పుడెక్కడికీ?" అన్నాడు.

"కోడంబాక్కంలో వున్న హాలీవుడ్ హోటలుకి."

"అక్కడేముందీ?"

"చెప్తా పోనియ్," అన్నానో లేదో మరి కదిలిన కారు పానగల్ పార్కు చుట్టు తిరుగుతుంది.

"ముప్ఫయ్యో దశకంలో ఆద్మీ సినిమా తీసేరు శాంతారామ్‌గారు. వేశ్యావృత్తిలో ఉన్న ఒక అమ్మాయికీ పోలీసుకీ మధ్య జరిగిన ఆ కథ. చూస్తుంటే నిజమైన లవ్‌స్టోరీ అంటే అదే అనిపిస్తుంది. ఇదే భావంతో పింజరా తీసేరు. హిందీ వెర్షన్లో శ్రీరామ్‌లాగూ హీరో అయితే మరాఠీలో శాంతారామే చేసేరు హీరోగా."

"నేను చూసేను... చాలా గొప్ప సినిమా పింజరా," అన్నాడు బబ్లూ.

"శాంతారామ్ తీసిన ఏ సినిమా గొప్పది కాదూ?"

"హాలీవుడ్ హోటలొచ్చింది," అన్నాడు నరేష్.

దిగి లోపలికెళ్తా కౌంటర్లో వున్న ఆ మలయాళం క్యాషియర్ని పలకరించేకా, తలో టీ తాగి బయటి కొచ్చేం. పొద్దుటే తళతళా మెరిసేలా తోమేసిన ఆ పెద్ద ఇత్తడి పళ్లెం ముందు కూర్చుని అందరితోటి నవ్వుతా మాట్లాడతా కిళ్లీలు కడ్తున్నాడు కుంటి భాషా.

"మూడు స్వీట్ పాన్ భాషా. నాదాంట్లో పిప్పర్ మెంటు కొంచెం ఎక్కువెయ్యి," అన్నాను.

ప్రేమగా అతను కట్టిచ్చిన కిళ్లీలు నములుతున్నాం.

తియ్యటి ఉమ్ము లోపలికి మింగేసిన నరేష్, "మరి డిన్నర్ కెళ్లిపోదామా?" అన్నాడు.

"ఇంకేం డిన్నరూ! అయిపోయిందిగదా నరేషూ?" అన్నాను.

"ఏంటీ?"

"ఇవ్వేళ డిన్నరు ఇలాగని ముందే ప్లాన్ చేసిన నేను ఈ వూళ్లో ఇన్నిచోట్లకి తిప్పేను నరేష్."

"ఏంటండిదీ!!!"

*

*శ్రీ కనకమహాలక్ష్మి రికార్డింగ్ డ్యాన్స్ ట్రూప్‌కి ఆ కోనసీమలో నాకిష్టమైన ఆ రాజోల్లో దిగేం.*

బిక్కిన సీతారాంబాబుగారి ఇంటికి దగ్గర్లో కట్టడం పూర్తయ్యి ఇంకా గృహప్రవేశం చెయ్యని ఆ కొత్త ఇల్లు నాకిప్పించేరా ముదునూరి అక్కిరాజుగారు. కారు దిగిన నేను అందులో సామాన్లవీ సర్దుకునే టప్పటికి సాయంత్రవయ్యింది. ఆ రాజోలు మొత్తం మీద నాకిష్టమైన ఆ గోదారి ఒడ్డున రెండోదైన ఆ పుష్కరాల రేవులోకెళ్లి కూర్చున్నాను. ఆ నీళ్లల్లో పసుపు రంగు, కొన్ని పూలు కొట్టుకెళ్తా కనిపించినియ్యి. ఏదో గుళ్లో నిర్మాల్యం ఈ నీళ్లల్లో వదిలేసినట్టున్నారు.

వాటినే చూస్తా వుండిపోయిన నాకు వాడ్రేవు చినవీరభద్రుడుగారన్నది గుర్తుకొచ్చింది...

*ఈ నదిలో పసుపు జాడలు*
*ఎవరో సుందరి ఎగువరేవులో*
*స్నానం చేస్తున్నట్టుంది*
*అన్నాడొక ప్రాకృత కవి*

అలా చాలాసేపు ఆ రేవులో చతికిలబడిపోయున్న నాకు, మరి చీకటిపడ్డంతో గోదారి మధ్యలో వున్న రాజుల లంక, అవతలొడ్డునున్న అబ్బిరాజు లంక రేవూ కనిపించడం మానేసినియ్యి. దాంతో లేచి వెనక్కి తిరిగి వంతెనెక్కి దిగి, వూళ్లోకి నడవడం మొదలెట్టేను.

రాజోలు అవతలున్న ఆ శివకోడు ఊరి మధ్య దారికి కుడిపక్కనున్న ఆ పాతకాలం పెంకుటింటి మేడ చూడ్డానికి గమ్మత్తుగా ఉంటది. గోపీచందనం రంగేసున్న ఆ ఇంటి గుమ్మాలకీ కిటికీలకీ నీలం రంగుంటది. కిందున్న గుమ్మం చెరోపక్కా మూడేసి పెద్ద పెద్ద స్తంభాలు. ఈ కనకమాలక్ష్మి రికార్డింగ్ డ్యాన్స్ ట్రూపు బిల్డింగు ఇదే. ఈ పల్లెటూళ్లో ఉన్న రాజమండ్రి ఏ జండా పంజా రోడ్‌లోనో ఉన్నట్టు చీట్ చేసి చూపించాలి సినిమాలో. ఇంటి ముందు నీలం పసుపురంగు లేసున్న ఆ చిన్ని వ్యాన్‌కి ఎడాపెడా కృష్ణ, చిరంజీవితో పాటు మిగతా సినిమా యాక్టర్ల తలకాయలేసున్నాయి. దానెదురుగుండా భీమరాజు కాఫీ హోటేలు పాక.

గోదారవతల గొల్లల మామిడాడలో ఆ రాత్రి పోగ్రాం ఉండటంతో వ్యాన్‌మీద సామాన్లన్నీ సర్దుతున్నాడా డ్రైవరు మస్తానుగాడు. ఆ పెంకుటింటి




మేడకి ఎడాపెడా వున్న ఆ ఇళ్ల మధ్యలో కొబ్బరిచెట్లు, వాటిపక్కనించే ఏదో సినిమాలో రేలంగోళ్లా కాకీ పంట్లాంలో గళ్లచొక్కా టక్ చేసుకునొచ్చేస్తున్న ఆ క్లీనరు పెనుగొండ అబ్బులు, "టిఫిన్లు చేసేవోళ్లనిక్కడే చేసెయ్యమనాలి. మళ్లీ రావులపాలెం జంక్షనొచ్చేదాకా హాల్టు లేదుగదా," అంటుంటే, విన్న డ్రైవరు మస్తాను, "హాల్టు సంగతి సర్లేవో ముందు ఇంజినాయిలు డబ్బా పట్రా. లేకపోతే బండి కదల్దు," అనేసేడు నికార్సిగా. తక్కినోళ్లింకా రాటంలేదేంటన్న చిరాకులో వున్న పాపా రావుని పిల్చిన అబ్బులు, "ఏవండోయ్! ఇంజి నాయిలుకి క్యాషు?" అన్నాడు.

చాలా కోపంగా మీదపడిపోయినా పాపారావు, "చెప్పు తీసుకు తన్నెయ్యాల్రా నిన్నూ... బండి బయల్దేరే దాకా ఇలాంటియ్యేం గుర్తురావా మీకూ? డీజలుందా లేకపోతే బండి దారి మధ్యలో ఆపి తొయ్యమంటావా?" అంటా అరుస్తుంటే ఆపమంటూ అల్లరి చేసేసినా అబ్బులుగాడు, "డీజీల్దేముందండీ ఎక్కడ బడితే అక్కడ దొరుకుద్ది," అనేసేడు.

"ఎక్కడబడితే అక్కడ దొరికెయ్యడానికి అదే వన్నా మందా? ఇంద... వంద," అంటా జేబులోంచి వంద కాయితం తీసిస్తుంటే స్పీడుగా సైకిలు మీదొచ్చినా డూప్లికేటు ఎన్టీఆర్, ఏఎన్నారూ ఈళ్లని గుద్దేసేరు.

కిందపడిపోయినా ఏఎన్నారు ప్యాంటుకంటుకు పోయిన దుమ్ము దులుపుకుంటా లేచి, "రిక్షాలో వస్తాన్రా అంటే సైకిలు మీద తీసుకొచ్చాడీ ఎదవ. గ్లామరు పోయింది," అంటున్నాడ్డి డ్రస్సుల పెట్టెమీద కూర్చున్న దొరబాబు తిడ్తున్నాడు. ఈలోగా సీతతోపాటు దిగిన అనంతలక్ష్మి, "గతుకుల్లో తీసుకొచ్చి చంపేసేడు. నడాలు ఇరిగిపోనియ్యి. దిగు సీతా!" అంటా అరుస్తుంటే, "తొక్కడానికి నా నడుం ఇరిగిపోయింది గానీ ముందు డబ్బులియ్యి," అంటున్నాడా రిక్షా సాయిలు.

"ఇస్తాన్లేగానీ ఎంతా?" అంది.

"మూడు రూపాయిలు," అన్నాడు.

ఆడు చెప్పిందానికి అదిరిపోయిన అనంతలక్ష్మి,

"మూడు రూపాయిలా? రూపాయిన్నరకంటే ఎక్కు వియ్యను," అంది.

చాలా కోప్పడిపోయినా రిక్షా సాయిగాడు, "ఏంటీ? రూపాయిన్నరా... నువ్వేమన్నా తక్కువ బరు వున్నావా? బంగాళదుంపల బస్తా అంతున్నావ్. రూపాయిన్నరంట," అనేటప్పటికి రెచ్చిపోయిన అనంత ఆడి జబ్బల బనీనట్టేసుకుని, "నీ జిమ్మడి పోనూ..." అంటా ఇంకా ఏదో అనెయ్యబోతుంటే పరుగెట్టుకుంటూ వచ్చి రిక్షావోడ్ని వెనక్కి లాగేసిన పాపారావు, "అనంతా! ఈడి డబ్బులీడి మొకాన పారేయ్," అన్నాడు.

"ఇవ్వను. నేను బంగాళదుంపల బస్తాలాగున్నానంట ఈడేదో పోషిస్తున్నట్టు," అంటే ఎదురొచ్చేసినాడు, "పోషిస్తానే వస్తావా?" అన్నాడు.

అంతే, "ఏం కూశావ్‌రా ఎదవగొల్లిగా," అంటా ఆడి గూబమీద లాగిపెట్టి కొట్టేస్తున్న అనంత చేతుల్లోంచాడ్ని విడిపించుకు పక్కకి తీసుకెళ్ళిపోయిన పాపారావు తన జేబులోంచి తీసిన డబ్బులాడి బనీను జేబులో కుక్కి పంపేశాక, "అనంతా! ఆడి నోట్లో ఎందుకు నోరెడతావు?... ఆడి నోరసలే మంచిదికాదు," అన్నాడు.

రెచ్చిపోయిన అనంత, "నా నోరూ మంచిది కాదు," అంటుంటే మధ్యలో కొచ్చిన అబ్బులు, "నాకు తెల్సుగదా అందుకే కారా కిళ్లీలేస్తావ్," అన్నాడో లేదో ఠపాల్మంటా ఆడి గూబమీదేసేస్తుంటే వచ్చిన సౌండుకి తొక్కుకుంటూ వెళ్తున్న సైకిలోడు వెనక టైరు పేలిందా అని దిగి చూసుకుంటున్నాడు.

ఈ సందడిలా జరుగుతుంటే ఇంకా రిక్షాలోనే కూర్చునున్న ఆ సీతకి ఘనమైన స్వాగతం పలికిన వెల్ల పాపారావు, "ఓరే దొరబాబూ! మన హీరోయినీ వచ్చేసిందో," అంటా అరుస్తున్నాడు.

పరిగెట్టుకుంటూ వచ్చేసిన దొరబాబు ఆ సీతనే నిజమైన సినిమా హీరోయిన్ని చూస్తున్నట్టు చూస్తుంటే 'ఏంటీడి చూపులూ! మెంటలా ఏంటీ?' అనుకున్న సీత సరాసరి గోపాళం దగ్గరకెళ్ళిపోయి తన పెద్ద కళ్లతో ఆ కుర్రోడ్నే తాగేస్తా చూస్తుంది.

ఆ సీను షూటయ్యేటప్పటికి ఆ పెంకులమేడ వెనకున్న గోదాట్లో సూర్యుడు దిగిపోడం మొదలెట్టేడు.

చీకటిపడే టైముకి ఆ రాజోలులో నాకిచ్చిన ఇంటిముందాగిన కారు దిగేటప్పటికి నాకోసమే ఎదురు చూస్తున్న ఆ వేలువెన్ని చంటి నవ్వుతా నిలబడున్నాడు.

"వచ్చి ఎంతసేపయ్యింది చంటిగారూ?" అన్నాను.

"ఇప్పుడేనండి. నేనిలా దిగాను, మీ కారొచ్చాగింది," అన్నాడు.

తాళం తీసి లోపలికొచ్చి, లైటేసిన నేను రండి లోపలికంటే వచ్చి కూర్చున్నాడు.

"మిమ్మల్ని రెగ్యులర్‌గా తల్చుకుంటా ఉంటాను చంటిగారూ," అన్నాను.

"నేనేం సాయం చేసేనండీ?" అన్నాడా చంటి.

నవ్వేసిన నేను, "ఎందుకు తల్చుకుంటానంటే చంటిగారూ! మీ ఊరికి ముందొచ్చే ఊరేదండీ?" అన్నాను.

"కాల్దరి," అన్నాడు చంటి.

"మీరెరగరులెండి. పాలగుమ్మి పద్మరాజుగారని, ఒక గొప్ప రచయిత. ఆయన రాసిన పడవ ప్రయాణం కథలో పడవ ఆ కాల్దరి కాలవలోంచే వెళ్తుందో రాత్రి వేళ. నా కిష్టమైన ఆ కథని తల్చుకున్నప్పుడల్లా ఆ కాల్దరి కాలవ గుర్తుకొస్తది. ఆ తర్వాత మీరు," అన్నాను.

"ఆ కాల్దరి కాలవలో పడవ వెళ్లడం అన్నది ఏనాటిమాటండీ?" అన్నాడు చంటి.

"అవును ఒకనాటి మాటే. 1945 భారతి పత్రికలో వచ్చిందా కథ" అన్నాను.

ఆ మాటా ఈ మాటా అయ్యేక, "దీని తర్వాత ఎవరి సినిమా అండీ?" అన్నాడు చంటి.

"మనం చేద్దామా?" అన్నాను.

"ఆ అనకాపల్లి రాజుగారి గాలికొండపురం రైల్వే గేటు అని విన్నాను. రెండు పాటలు కూడా రికార్డు చేశారంట గదండీ?" అన్నాడు.

"చేసేంగానీ తయారైన కథింకా సరిగా లేదు. నిజానికి అన్వేషణ కంటే బాగా రావాల్సిన కథ," అన్నాను.

"అయితే మనం లాగించేద్దారంటారా? ఎల్లి మా అన్నయ్య రవీంద్రకి చెప్పెయ్యనాండీ?" అన్నాడు.

"ఈ సినిమా షెడ్యూలయ్యాక మద్రాసొచ్చెయ్యండి ప్లాన్ చేద్దాం," అనేటప్పటికి హుషారుగా వెళ్లిపోయేడా చంటి.

స్నానం, భోజనం కానిచ్చాకా స్క్రిప్ట్ అందుకున్నాను.

"చూడు గోపాళం! దొంగతనంగా నా మెడలో తాళి కట్టెయ్యగానే సరిపోదు. పదిమంది ముందూ ధైర్యంగా మొగుడ్నని చెప్పగలగాలి. అప్పటిదాకా నన్ను ముట్టుకోకు. అసలు నావైపు తలతిప్పి చూడకు," అనేసెళ్లిపోయిన సీతకి ఆ రాత్రి కల.

తనూ గోపాళం వెన్నెల రాత్రి వశిష్ట గోదావరి నదిమధ్య గూటిపడవలో వెళ్తుండగా పాట.

ఏనాడు విడిపోని ముడి వేసెనే
నీ చెలిమితోడు ఈ పసుపుతాడు
ఈ మధుర యామినిని

ఇదే ఈ నవ్వులాటల వెనకాల కథ. ఇదే ఈ కామెడీ సినిమా వెనకాల ప్రేమకథ.

ఆ కథనే తల్చుకుంటూ మర్నాడు పొద్దుట మానేపల్లిలో ఆ లేడీస్ టైలర్ తీసిన అరుగు మీద తియ్యబోయే సీను తిరగేసేక మరి పడుకుంటుండగా వచ్చిన ఒక కుర్రాడు, "మా ఇంటి అడ్రసు అడిగారంట గదండీ?" అన్నాడు.

"ఔను. అరకునించి నాకు ఉత్తరాలొస్తే పట్టుకొచ్చి ఇస్తారా మరి?" అన్నాను.

"భలేవోరే," అంటా అడ్రసిచ్చి వెళ్లిపోయేడు.

*

"ప్రేమంటే ఏంట్రా అబ్బులూ?"

"చాలా కష్టమైన ప్రశ్నేసేరు దొరబాబుగారూ. నాలిక తడిపితేనేగానీ మాటలు రావు."



"నాలిక తడిపితే మాటలు కాదు. బూతులొచ్చే స్థాయి నీకు."

"ప్రేమ కూడా మందులాగే ఒక వ్యసనమండీ... ఇంతకీ తమరే పిల్లని ప్రేమించేరు దొరబాబుగారూ?"

"అనంతలక్ష్మిని అబ్బులూ."

షాకైన అబ్బులుకి ఆ అనంతలక్ష్మి ఈ దొరబాబు మామయ్య పాపారావు కీపు అని గుర్తురాడంతో, "రాంగ్ వరసవుద్దేమో దొరబాబుగారూ?" అన్నాడు.

"ఎదవా!" అంటా ఆ అబ్బుల్ని తిట్టిన దొరబాబు కూర్చున్న ఆ పెంకుటింటి చూరువైపు చూస్తా వుంటే గొంతు మారిపోయింది. "నేను ప్రేమిస్తుందీ మన పాడి సుందరమ్మ మనవరాలు సీతని రా," అన్నాడు.

విని చాలా సంబరపడిపోయినా అబ్బులు, "ఇంకే అల్లరీ చెయ్యకుండా ప్రేమించెయ్యండీ," అన్నాడు.

"ప్రేమించడం అంటే చాలా వీజీ అనుకున్నావ్రా అబ్బులూ. చాలా కష్టంరా," అన్నాడు దొరబాబు.

కరక్టన్నట్టు నవ్విన అబ్బులు, "ప్రేమల్లో చాలా రకాలున్నాయి దొరబాబుగారూ," అనంటే అవేంటో చెప్పమన్నాడా దొరబాబు.

"మొదటిది ఊర ప్రేమ. చటుక్కున బుగ్గ కొరికేసి, లటుక్కుమని జబ్బ విరిచేసి గడ్డిమేటెనకాలకి లాక్కెళ్లి పోడం," అన్నాడు అబ్బులు.

విన్న దొరబాబు, "సీతతో అదంత వీజీ కాదు," అన్నాడు.

"రెండోది సిటీప్రేమ. కుక్కలాగ ఎనకాలబడి, దానికి అది కొనిపెట్టి ఇది కొనిపెట్టి ఆఖర్ని అర్జంటుగా కాళ్లట్టేసుకోడం."

"సీతతో అదంత వీజీ కాదు."

"మూడోది బలవంతపు ప్రేమ. దాని చీరా జాకెట్టూ పరపర చింపేసి, దాని చేతులూ కాళ్లూ కొరికేసి, రేప్ లెవల్లో తరిమి, తరిమి ప్రేమిం చెయ్యడం."

"సీతతో అదంత వీజీ కాదు."

"నాలుగోది త్యాగం ప్రేమ. మనం సచ్చేదాకా దాన్ని ప్రేమిస్తా వుంటే, అదింకొకడ్ని పెళ్లి చేసుకునెళ్లి పోతే, మనం తాగుతా కుళ్లిపోడం."

"సీతతో అదంత వీజీ కాదు."

"ఫైనల్‌గా సినిమా ప్రేమండీ... ఒక మాంచి రోజు చూసి కన్ను కొట్టెయ్యడం. కట్ చేస్తే ఊటీలో పాట."

సీతతో అదంత వీజీ కాదనేసిన దొరబాబు నాలు క్కొరుక్కుంటా, "ఆఁ... వీజీయే. కానీ మనకి కన్ను కొట్టడం రాదే," అన్నాడు.

పెద్దగా నవ్వేసి, బాగా దగ్గరకొచ్చేసినా పెనుగొండ అబ్బులు అసలు ఆడపిల్లని జూసి కన్నుకొట్టడం ఎలాగో ట్రైనింగివ్వడం మొదలెట్టాడా దొరబాబుకి.

ఈ సీను ఆనాటి లేడీస్ టైలర్ అరుగుమీదే తీస్తున్నాంగానీ, అప్పట్లా మనుషులు బయటికొచ్చి తొంగి చూడ్డంలాంటివి చెయ్యడంలేదు.

సాయంత్రందాకా అక్కడ షూట్ చేసినా ఏ ఒక్కళ్లూ వచ్చి పలకరించలేదు మమ్మల్ని. ఒక్క వరలక్ష్మిగారు మట్టుకి ఒకటి రెండుసార్లు బయటికొచ్చి తొంగి చూసెళ్లిపోయింది.

లంచ్ బ్రేక్ టైములో ఆ సత్తెమ్మామ్మ గుడి వీధిలో ఆ చివర్నించి ఈ చివరిదాకా రెండుసార్లు నడిచొచ్చిన నన్ను ఒక్కళ్లంటే ఒక్కళ్లు పలకరిస్తే ఒట్టు. ఇదే మాట లొకేషన్‌కొచ్చిన ముదునూరి అక్కిరాజు గారికి చెపితే, "ఆళ్లెవరూ మీ దగ్గర్నుంచేదీ ఎదురు చూసి ఇష్టపడలేదండీ. 'మా' అని సొంతం చేసుకుని ప్రేమించేరు. పనయిపోయాక వెళ్లిపోయిన మీరు మళ్లీ ఆళ్లని తల్చుకోడంలాంటిదేదీ చెయ్యలేదు. ఈళ్ల నొదిలెయ్యండి. మీ షూటింగ్ టైములో ఉండటానికి ఇళ్లవీ ఇచ్చి అన్నన్ని సాయాలు చేసిన మా రాజోలు జనాలకి మీరేం చేసేరనీ? డబ్బు సాయం అదీ చెయ్య మనిగాదు మేవనేది. కనీసం పలకరింపు. నా వరకూ చూసుకుందారి. ఇంత చేసిన నన్నెవరన్నా పలకరించ డానికొచ్చేరా? కనీసం ఫోను... ఫోను చేసి మాట్లాడేరా అని?..."

ఆ అక్కిరాజుగారు మాట్లాడ్తుంది కరక్టే. అందుకే ఇంకే సమాధానం చెప్పకుండా, "లొకేషన్ షిఫ్ట్," అంటూ అరవాల్సొచ్చింది.

ఐపోలేదింకా...




## * చింతకింది శ్రీనివాసరావు

చింతకింది శ్రీనివాసరావు సీనియర్ జర్నలిస్ట్. కథా, నవల, నాటక రచయిత. వందకు పైగా కథలు రాసారు. ఆరు నవలలు రాసారు. నాలుగు కథాసంపుటాలు, నాలుగు నవలలు, రెండు నాటకాలు ప్రచురించారు. వీరి నవల 'మున్నీటి గీతలు'కు తానా బహుమతి లభించింది. క్రిష్ దర్శకత్వంలో త్వరలో అమెజాన్ ప్రైమ్‌లో వెబ్ సిరీస్‌గా రాబోతోంది. నివాసం విశాఖజిల్లా, చోడవరం.

కథ

# కుర్రుపోట్ల పుణ్యతిథి



"బ్రేమ్మలందరూ వొడుగులు, పెళ్లిళ్లు, గర్భాదానాలే చేయిస్తామంటే మనిషి చచ్చేక తంతు నడిపేదెవడు, తద్దినం పెట్టించేదెవడు?" అరగంట బట్టీ జరుగుబిల్లి విశ్వేశ్వరరావు ఈ మాటల్నే పదేపదే అంటూ తెగ గింజు కుంటున్నాడు.

"మన బ్రేమ్మణ్యమే అంత. ఒక పూటకి తిండి ఉంటే చాలు. ప్రెతీవాడూ బుగతలాగానే మాటాడతాడు. మొఖాసాదారుల్లాగానే మూలుగు తాడు. అవసరం ఉందని వెళితే ఇకనంతే. నానా సంకా నాకిస్తారు దరిద్రులు," ఒకటే రెచ్చిపోతున్నాడు.

"పోనిస్తురూ. ఎందుకలా రుంజుకోడం. వస్తా ర్లెండి. చావు కార్యాలు చేయించేవారిని మనమే తక్కువగా చూస్తామాయె. మరంచేత ఉన్నవాళ్లే తక్కువ. వాళ్లతోనే అయిందనిపించాలి," కామాక్షమ్మ సర్దిచెప్పబోయింది.

"నువ్వు నోరుముయ్యవే పాజీ. నీ బాబు తద్దిన వయితే నీకు తెలిసొచ్చును. నా తండ్రి తిథి కదూ. నీకేం బాధ. ఎద్దుపుండు కాక్కి నొప్పా," దారుణంగా నీలిగేడు మొగుడు.

"మధ్యలో బతికున్న మా నాన్నకి తద్దినం మీరెందుకు పెట్టేడం. ఆయనకి నలుగురు కొడుకు లున్నారులెండి పెట్టడానికి," భర్తగారికి అవరం వివరం లేదని మనసులోనే అనుకుంటూ వసారాలోంచి వంటింట్లోకి విసవిసా చేరిపోయింది కామాక్షి.

ఇంతలోనే జాపోసుకుంటూ హడావిడిగా వచ్చేడు పధ్నాలుగేళ్ల నారాయణ. వస్తూనే మిద్దె ఇంటి పక్కనున్న సన్నటి పెరటి సందులోంచి జాయిగా సైకిల్ తీసుకొచ్చి వెనగ్గా ఉన్న ఆవులశాల పక్కగా నిలబెట్టేడు. నూతిలో చేదవేసి నీళ్లు లాగి మొహం కడుక్కుంటున్నాడు.

"కడిగింది చాల్లే. పేట పంతుళ్ల సంగతి చెప్పు ముందు. వస్తానన్నారా, రానన్నారా," నూతిపళ్లెం మీదికి వచ్చి మరీ విసురుగా అడిగేడు నారాయణని విశ్వేశ్వర రావు.

"మావయ్యా! ఇరవై కిలోమీటర్లు రానూ పోనూ సైకిల్ తొక్కుకుంటూ వచ్చేనా. కొంచెం తెరిపివ్వు," ఇంకా మాట పూర్తిచెయ్యనేలేదు. విశ్వేసుడు కస్సుమన్నాడు.

"నీ చావు నాకెందుకు. నా పని నాకు ముఖ్యం. నా తద్దినం నాకు తీపి. ఇంతకీ ఏవన్నారు ఆ ఏబ్రాసులు," మహాకోపంగా కాళ్లు తొక్కుకుంటూ చేతులు పిసుక్కుంటూ కయ్యిమన్నాడు. మావ సంగతి నారాయణకి తెలియంది కాదు. ఆ ఆగ్రహజ్వాలల్ని గతంలో రుచి చూడకాకాదు. అందుకే,

"సరిపిల్లి చిట్టెయ్య, వారణాసి కోటేశ్వరరావూ భోక్తలుగా వస్తానన్నారు. తంగిరాల గున్నయ్యగారేమో మంత్రం చెప్తారట," పొడిపొడిగా జవాబిచ్చేడు.

"అఘోరించేరు కుంకాయిలు. ఎవరికోసం రారు. బాగానే తగలెడతాను కదా దక్షిణ. ఉచ్ఛిష్టపు భ్రష్టులు," రంకెలేసేడు విశ్వేశ్వరరావు.

ఆయన మాటకు నారాయణ అడ్డొస్తూ, "ముందే చెప్తున్నాను. చిట్టీ, కోటీశ్వరరావు కాస్త ఆలీసంగా రావొచ్చు. పేటనించీ సైకిళ్లమీద కదా దిగాలి," నిమ్మళంగా చెప్పేడు.

"సర్లే. ఎప్పుడో ఒహప్పుడు తగలడనీ. అప రాహ్నం దాటితేనే కదా ఆబ్దికం పెట్టేది. నువ్వు కూడా రేపు స్కూలూ గీలూ అనకుండా నా చేతికిందే ఏడూ. ఏదయినా పనీపాటూ ఉంటే చెప్పి ఛస్తాను," అరిచేడు విస్సుడు.

అన్నదానపువారి వీధికి ఈయనగారి గొంతుక కొత్తకాదు. ఆ వీధి బ్రేమ్మలందర్లోనూ గావుకేక బ్రహ్మ ఇతగాడేననీ పిల్లాజెల్లా అందరికీ తెలుసును. ఆ కేకలు విన్న నారాయణ, 'మావయ్య ఎప్పుడు మారుతాడో కదా,' అని ఎప్పటిలాగానే అనీసుకున్నాడు. వంట గదిలో ఉన్న కామాక్షమ్మ హృదయమూ ఆ క్షణంలో అచ్చం అలానే తలపోసింది.


❇

ఊళ్లో పితృకార్యాలు పూర్వంలా ఖణీగా సాగడం లేదు. బ్రేమ్మడు పోతే అపర కర్మకి మనిషి దొరకడమే అగ్గజమవుతోంది. ఎందుకంటే ఆ పన్నెండు రోజులే వాడికి పెనువిలువ. తర్వాత ప్రతీనెలా జరిగే మాసికం

రోజు, ఆనక సంవత్సరానికోసారి పెట్టే తద్దినవప్పుడే కించిత్ గౌరవం. మిగిలిన దినాలన్నీ వాడిని ఈక ముక్కలా అవమానకరంగా చూసే వాతావరణం ఏర్పడిపోయింది. మనిషి పోతే కర్మ జరిపించేవారూ సిసలైన బ్రేమ్మలే, వేదం చదివినవాళ్లే. స్మార్తం చెప్పు కున్నవాళ్లే. కాపోతే వాళ్ల వృత్తి ప్రేతతో పెనుసుకుపో తుంటుంది. కాబట్టే స్వపక్షంలోనే చిన్నచూపు. అశు భాల్లో వాళ్ల అవసరం పడినా ఆ కాస్తా తీరాక మొదటికి మోసం. వాళ్లు వీధిలోకొస్తే సాటి బ్రేమ్మలే ఎదురు తీసుకోరు. చీదరగా చూస్తారు. ఆఖరికి పిల్లనిచ్చేవాళ్లూ గబగబా దొరకరు. అదేగనుక పెళ్లీపేరంటం, బారసాల, ఉపనయనం వంటి శుభకార్యాలు నిర్వహించే పురోహితులయితే కొంతలో కొంత నయం. వీళ్లవి సివిల్ కర్మలకింద లెక్కగనక కొద్దిపాటి అర్థా సనం. ఇంకొద్దిపాటి పెద్దపీటాను. ఇందుచేతనే ఉత్తర క్రియలు నిర్వహించే బ్రేమ్మలు క్రమక్రమంగా కరవై పోతున్నారు. ఎక్కడో పాతవారు ఈ పనిలో కొనసాగు తున్నా కొత్తవాళ్లెవ్వరూ పెద్దగా ఈ వంక కన్నెత్తి చూడ్డం లేదు.

రేపటివేళ విశ్వేసుడి తండ్రి హనుమంతరావుగారి తిథి. చోడవరం ఊరికే కాదు, ఇరుపంచాల గ్రామాలకీ హనుమయ్య తగుమనిషి. మనసున్న మనిషి. ఒకరికి సాయం చెయ్యడమేగానీ ఒకరిచేత చేయించుకున్న మనిషి కాదు. వ్యవహర్తా వ్యవసాయదారున్నూ. ఆయనకి ఒక కొడుకు. ఒక కూతురు. కూతురు ఇంద్రాణికి జుత్తాడ సంబంధం చేసి ఎప్పుడో అత్తా రింటికి తోలీసేరు. మిగిలింది కుమారరత్నం విశ్వేసుడే. వీడు సామాన్యమైన విస్సుడు కాడు. తండ్రి కడుపున తప్పబుట్టేడు. ప్రథమకోపం ముందు జనియించి ప్రథమ సంతానంగా వీడు ప్రభవించేడు. జనకుడు ఎంత మాట పొదుపరో వీడికంతటి నోటి వట్టం. డబ్బుందన్న పొతరం. ఎకరాలున్నాయన్న గోరోజనం. అందరి మీదా తిరగబడ్డం.

చిన్ననాటనే తల్లి పోవడంతో వీడి ఆగడాలన్నీ సహనంతో భరించేరు హనుమంతరావు. బోజుగా పెంచేరు. ఎఫ్.ఏ. చదివించేరు. లంకంత కొంపనీ, పెద్దమడుల పొలాల్నీ ఏలుకోమని చెప్పి కన్ను మూసేరు. కన్ను మూయడానికి కొద్దిరోజుల ముందే స్నేహితుడి కూతురు కామాక్షిని వీడికి కట్టబెట్టి దాన్నీ ఏలుకోమన్నారు. ఆ మాటకు తగ్గట్టుగానే విశ్వేశ్వర రావు రోజూ పెళ్లాన్ని ఏలుకుంటూ ఏడిపించుకు తింటున్నాడు. తన చెటకారీ మొగుడి సంగతి కామాక్షమ్మకి తెలీంది కాదు. మానాపతి ఇల్లాలు కావడాన యతీ అంటే ప్రతీ అనకుండా కాలం వెళ్ల దీస్తోంది. ఎప్పటికీ పిల్లలు పుట్టని తమకు పెద్దయ్యాక ఇన్ని తులసి నీళ్లు పోస్తాడని భావించి, ఆడబడుచు ఇంద్రాణిని ఎలాగోలా ఒప్పించి, దాని పుట్టెడు పిల్ల ల్లోనూ కొసరువాడయిన నారాయణను ఇంటికి తెచ్చు కుంది. వాడు కూడా కన్నకొడుకులాగానే ఆ అమ్మ చేతికి అంది వచ్చేడు. విశ్వేశ్వరయ్యకి ఇదేం పట్టదు. చీటికీమాటికీ ఆ గుంటడి మీద గగ్గోలెత్తిపోడమే.




*

ఇప్పుడున్న పరిస్థితుల్లో చోడవరానికీ చుట్టు పక్కల పల్లెలకీ పితృకార్యాలంటే పక్కనే ఉన్న ఫకీర్ సాహెబ్‌పేట గ్రామమే పెద్దదిక్కు.

పేటలో కొద్దిగా మిగిలిన భోక్తలే దేవుళ్లు. వీళ్లే ఎక్కడ మాసికమైనా తద్దినమైనా పరుగులు తీస్తుంటారు. పేదరికం పట్టి పీడిస్తుండటంతో ఎవరొచ్చి ఎప్పుడు పిలుస్తారా, ఎప్పుడు వెళ్లి పితృశేషాలు తిందామా, దక్షిణగా ఇచ్చే రూపాయిబిళ్లలు తెచ్చుకుందామా అని ఆశగా ఎదురు చూస్తుంటారు. ఏ కబురు అందినా వీళ్లకి ఫరవాలేదు. విస్సుడి ఇంటి నుంచి పిలుపొస్తేనే యమగండం. డబ్బులివ్వడని కాదు. తిథి మొదలైనప్పటి నుంచీ వాడి గోలే తప్పనిచ్చి మంత్రస్వరం వినపడనివ్వడు. పెళవ రించి నీళ్లు ధారపోయమన్నా తప్పే. మామూలుగా ఎందుకు పొయ్యకూడదట? అంటూ క్రియ చేయించే మంత్ర బ్రేమ్మడి మీద మండిపడతాడు. జంధ్యం సవ్యం చేసుకోమంటే కుదరదంటాడు. అపసవ్యంగానే ఉంచుకుంటానంటాడు. అది తప్పు అని చెబితే తన్నడానికొస్తాడు.

ఏదిఏమైనా ఈ సంవత్సరం వాడింటికి భోక్తగా వెళ్లవలసిన పేట పంతుళ్లు చిట్టెయ్య, కోటేశ్వరరావు లకు భయం పట్టీసుకుంది. రేపటి హనుమంతరావు తద్దినం దిగ్విజయంగా ఎలా చేయించగలమోననే శంక వారిని అప్పుడే పీడించీడం మొదలెట్టీసింది.

“ఒరేయ్ కోటీ! మళ్లీ విషమ సమస్యేనురా. గున్నయ్యపంతులికి ఫరవాలేదు. మంత్రం చెప్పేసి ముంగిలా కూచుండిపోతాడు. తిండి తినీ మనకే తీరిపోతుంది. రెండు గారెలు ఎక్కువ తింటే తప్పు. రెండు నూలుండలు తక్కువ తింటే దొబ్బు. విస్సుడితో పడలేం,” తోటి భోక్త కోటీశ్వరరావుతో అనీసేడు పేట రామకోవెల్లో కూచుని జంధ్యాలు వడుక్కుంటున్న చిట్టెయ్య.

“ఏం చేస్తాంలేరా. ఎన్ని బాధలొచ్చినా వృత్తిధర్మం అనీసుకోడమే. పితృయజ్ఞాలు చేయించకపోతే మన దినం తీరదు. ఎవరి దాష్టీకమైన భరించవలసిందేను. కాపోతే ఈ సంవత్సరం మరో చిక్కొచ్చి పడిపోయింది,” అన్నాడు భయంభయంగా చిట్టెయ్య వేపు తిరిగి కోటి.

“అదేంటట,” సజావుగా బతుకు సాగుతున్నా కూడా ఎప్పుడయినా ఏదయినా ప్రమాదం జరిగిపో వచ్చున్న ముందస్తు శంకతో నిత్యమూ బెగిలిపోయే అమాయకపు చిట్టెయ్య మరింత అమాయకంగా ముఖంపెట్టి అడిగేడు.

“ఏంటా? మర్చిపోయేవేంటి. విస్సుడింట తద్దినం ఒప్పీసుకున్నాం సరే. ఆ తిథికే పడిపోయింది మన పేట మునసబుగారి తల్లి ఆబ్దికం. రెండూ ఎలా కానిస్తాం,” కోటీశ్వరరావు నింపాదిగా పలికేడు.

అది వినీసరికి పక్కలోనే పర్వతం పడిపోయినట్ట య్యేడు చిట్టెయ్య. గాఢనిద్రలో ఉన్నవాణ్ని హఠాత్తుగా లేపి గూబపేలగొట్టేస్తే ఏమీ అర్థంకానివాడిలా మొహం కొంచేపు వాడు ఎలా పెడతాడో అచ్చం అలాగే పెట్టీసేడు.

“చంపీసేవురా నాయినా. ఇప్పుడు చెప్పేవేంట్రా ముష్టి చచ్చిన వెధవా. ఇందాకల్లా చెబితే హనుమయ్య తిథి ఒప్పుకునీవాళ్లమే కాదు కదరా,” అంటూ దీన వదనుడయ్యేడు.

“ఆ నారాయణ గుంటడు అటు చోడవరం దారి పట్టేక గుర్తుకొచ్చిందీ విషయం. ఏం చెయ్యమంటావ్. అయినా నీకూ మతిమరుపేలేరా చిట్టీ. నిన్న సాయంత్రంవేళ మునసబుగారి కార్యం నువ్వే గుర్తు చేస్తివి. ఈ వేళ మరిచిపోతివి. మతిహీనాయీ,” కోటేశు కొంచెం తిట్టినట్టే మాట్లాడేడు.

“ఓరి కోటేశా! ఆపదతీరీ ఉపాయం చెప్పమీ. మునసబు ఇంటికెళ్లకపోతే నిత్యం పేటలో ఉండీ వాళ్లం. పులుసులోకి ఎముకలుండవు. అలా అని విస్సుడింటికి పోకపోతే వాడు మన పంచెలు విప్పించి లోపలి సామాన్లనీ చక్కబెడతాడాయే. చచ్చీచా వొచ్చింది నాయినా,” ఘోరమైన భీతావహమేదో చుట్టుకోగా బతిమాలడం మొదలెట్టేడు చిట్టి.

ఏదో ఆలోచించుకున్నవాడిలా కోటేశుడు చిన్నగా సంజ్ఞలు మొదలెట్టేడు. తన దిక్కు జరిగి చెవి ఇమ్మన మన్నట్టుగా చిట్టిగాడికి సైగలు చేసేడు. వాడు కోరినట్టుగానే చిట్టెయ్య చెవి ఒగ్గేడు. గళం తగ్గించి కోటేశు అన్నాడు కదా-

“ఒరేయ్! సరీగా విను. ఇదంతా మూడోకంటికి తెలీకూడదు. మనవేం రాష్ట్రపతి కాదు. ప్రధానమంత్రి

అంతకన్నా కాదు. మనం దినామూ ఎక్కడికెళు తున్నామో అందరికీ తెలీడానికి. నోరూ ఇంకోటి మూసుకుని ముందుగా మునసబింటికెళిపోదాం. వాడు కాళ్లు కడిగే కదా తద్దినం తగలెడతాడు. ఒంటి గంటకల్లా కొద్దిగా అంటే కొద్దిగానే వాడింట కతుకుదాం. కడుపులో ఖాళీ ఉంచుకుందాం. చల్లగా దక్షిణ పుచ్చీసుకుని చోడారం పోదాం. విస్సుడింట మిగిలిన భోజనం కానిచ్చేద్దాం. రెండో దక్షిణా దక్కు తుంది. ఎవరి దగ్గరా మాటపోదు. ఏవంటావ్," ఆ మాటకి చిట్టికి చెమట్లెక్కీసేయి.

"పిచ్చిగా మాట్లాడకురా కోటయ్యా. పితృ కార్యాలు అగలాసగలాగా పెట్టిస్తే పైనున్న దేవతలు ముడ్డిమీద తంతారు," అన్నాడు ఉగ్రంగా.

"అవునుమరి, పైనున్న దేవతలకి ఇదే పని. మనం ఎప్పుడు తప్పు చేస్తామా. తన్నడానికి మన ముడ్లు ఎప్పుడు ఖాళీగా దొరుకుతాయా అని వాళ్లంతా ఎదురుచూస్తుంటారు. బుద్ధిలేపోతే సరి. చెప్పినట్టు చెయ్యరా పిచ్చికక్కగట్టా. అలా చేస్తే ఎక్కడా మాటుం డదు. డబల్‌గా డబ్బులొస్తాయి. కాదంటే మటుకు ఒకరింట బడితె పూజ ఖాయం," కోటేశు వీరావేశంతో అనేసిన ఈ మాటలేవీ చిట్టెయ్యను పెద్దగా కదిలించ లేదు. వాడు కొసన ఉపయోగించిన బడితెపూజ అనే ముక్క మాత్రం కార్యోన్ముఖుణ్ని చేసీసింది.

"ఎలాగో అఘోరిద్దాంలే. అయితే మటుకు ఫాలాక్షుడికయినా తెలియనివ్వకూడదు సుమీ. మన కోవటి దుకాణం బాకీలైనా చెల్లిపోతాయి. నువ్వు చెప్పినట్టే చేద్దాం," అనేసి జంఝప్పోగులు తీసుకుని ఇంటికి పోయేడు.

*

మరసటిరోజు యథావిధిగా సంధ్యలు గట్రా వార్చేరు చిట్టిబాబు, కోటిబాబూను. కాఫీలు తాగేరు. కొంచెం ఎండెక్కేక చీపురుపుల్లల్తో అరటిదొన్నెలు కుట్టుకున్నారు. దర్భలు పట్టుకున్నారు. రెండేసి పంచెల్నీ, రెండేసి తువ్వాళ్లని సిద్ధపరుచుకున్నారు. చేసంచుల్లో పెట్టుకున్నారు. కట్టిన గావంచాలు ఎగ్గట్టేరు. సైకిళ్లెక్కేరు. అప్పటికి పన్నెండు దగ్గరయింది. మెల్లగా పేట మురికిరోడ్లను దాటుకుంటూ మునసబు దిట్టకవి బంగారయ్య ఇంటికి వెళ్లేరు.

బంగారయ్య వీళ్ల కోసమే ఎదురుచూస్తున్నారు. తల్లి తిథి శ్రద్ధగా జరపడం అతనికి ఇష్టమే. తంతు అంటేనే తగడాబిగడా. అస్సలు గిట్టదు. సమంత్రకంగా పెట్టడం ఎప్పుడో మరిచిపోయేరు. జోడు బ్రహ్మలను పిలిచి కాళ్లు కడిగి ఏటా అయిందనిపించీడమే. వాళ్లకి అన్నాలు పెట్టి దక్షిణ ఇచ్చి పంపించీడవే. వాళ్లూ అటు వెళ్లగానే తన ఉదరపూజ పూర్తి చేసుకుని జమాబందీ లకు పోడమే.

దేవుళ్లలా సమయానికే వచ్చిన భోక్తలను చూసి మునసబు దండాలు పెట్టేరు. వారికి పెరటివేపు దారి చూపించేరు. వెళ్లీవెళ్లగానే పెరట్లోని ఇత్తడి గాబుల్లో ఉన్న మడినీళ్లను పడపడా పంతుళ్లిద్దరూ దిమ్మరించు కున్నారు. తలమీంచి స్నానాలు కానిచ్చేరు. తద్దినం కదా. సబ్బుల్తో సావాసాలు, గంటల తరబడి చంకలు తోంకోడాలు ఉండవు. తడి గావంచాలని తాడుమీద పారేసి, తెచ్చుకున్న మడిబట్టలు సంచీలోంచి తీసి కట్టీసేరు. సావిట్లో దర్భలు చిక్కుతూ మఠాలేసు క్కూచున్నారు.

మునసబుగారి భార్య విశాలాక్షి అప్పటికే అన్నీ చేసిపెట్టీసింది. అప్పాలు, గారెలు, నువ్వులుండలు, పరవాన్నం సిద్ధమయ్యేయి. బలుసు, చిక్కుడు, తోటకూర, బెండకాయ కూరలు ఘుమఘుమలాడు తున్నాయి. ఉడికాక ఎనిపిన పెసరపప్పు పొగలు కక్కు తోంది. కాచిన ఆవునెయ్యి వాసన కమ్మగా తగులు తోంది.

వీటన్నింటినీ తెచ్చి సావిట్లో ఉత్తరం వేపుకి చేర్చింది విశాలాక్షి. ఆయమ్మ తద్దినాల స్పెషలిస్టు. ఆవిడ మెట్టినింట కాలుమోపిన వెంటనే మునసబు గారి తండ్రి ఫట్. ఆ తర్వాత కొద్దికాలానికే తల్లి ఫటాఫట్. భర్తగారి దిక్కుమాలిన మేనత్తా మరికొంత కాలానికే కిక్స్ ద బకెట్. దీంతో ఈ మహాతల్లి తద్దినాల మారాణీ అయిపోయింది. ఎన్ని పచ్చళ్లు ఎన్ని కూరలు

ఎన్ని పిండివంటలయినా క్షణంలో చేసీగల్దు. వడ్డన సైతం విస్తట్లో ఏ దిక్కునుంచి ఏ దిక్కుకి చెయ్యాలో కూలంకషంగా తెలుసునంటే ఈ విశాలాక్షి ఎంతటి శ్రాద్ధాల సువిశాలాక్షో చెప్పీవొచ్చు.

వంటలన్నీ దగ్గరగా చేరేక కోటేశు ఆకలి రెట్టింపయిపోయింది. ఉదయం ఇంటి దగ్గర పెళ్లాంగారు ఈడసాళ్లబడుతూ ఇచ్చిన ముష్టి కాఫీ తప్పనిచ్చి గొంతులోకి చేరిందేమీ లేదు. అలాంటి ఆకలివేళ ఇలాంటి తిండి కనబడితే ఎవడికయినా ముఖం వికసించదా. కోటేశుకీ వికసించింది. ఆ వికసనం చిట్టెయ్య కంట పడింది. చిరచిరలాడిపోయేడు. 'మరో పని కూడా ఒప్పుకుని చచ్చేం కదరా...' అన్నట్టుగా కొరకొరా అతని ముఖంలోకి చూసేడు. 'ఎక్కువగా తింటే మక్కెలిరగ్గొట్టీగలను జాగ్రత్త...' అన్నట్టు గానూ చూసేడు. దెబ్బకి కోటేశు స్టడీలోకొచ్చీసేడు. ఇద్దరినీ నిలబెట్టి కాళ్లు కడిగిన మునసబుగారు వడ్డనకి ఇషారా ఇచ్చేరు. దర్భలు బుర్ర మీద వేయించుకుని, చేతివేళ్లకి పవిత్రాలు చుట్టుకుని, అరిటాకు సాపు చేసుకుని, నీళ్లు జల్లి, భోజనానికి సిద్ధపడ్డారు భోక్తలు. అలవాటున్న మనిషి గనుక విశాలాక్షి చకచకా వడ్డించీసింది.


"హాయిగా తినండి. రాత్రికి క్షుద్బాధ లేకుండా అన్నీ పుచ్చుకోండి," సంకల్పం చెప్పి మజ్జిగ చుక్కలు విస్తళ్లలో వదిలి మునసబు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చీసేరు. కోటేశు తిండం మొదలెట్టేడు. చిట్టెయ్య మాత్రం మెల్లగా కతుకుతున్నాడు. వాడు తిండం కంటే కోటేశువేపు చూడ్డవే ఎక్కువైపోయింది. దానాదీనా కోటేశూ పెద్దగా లాగించడం పెట్టుకోలేదు.

"అయ్యా బ్రేమ్మలూ మొహమాట పడకండి. మీరే ఈరోజు మా అత్తగారి రూపంలో ఉన్న దేవతలు," ముందరి కాళ్లమీద ముద్దుగా లేచి నిష్పూచీగా సకిలించిన అడవిగుర్రంలా పలికింది విశాలాక్షి. తద్దినం వంటకోసం పడిన కష్టం కంటే అత్తగారు పోయారన్న సుఖమే ఆ అమ్మగారిలో ఎక్కువగా ఉన్నట్టు ఆ సకిలింపు సవివరంగా స్పష్టం చేసింది.

"నువ్వెంత ప్రార్థించినా వాళ్లు తినగలిసిందే తినగలరు. పూర్వం బ్రేమ్మలు కాదు ఇప్పటివారు. అప్పట్లో తిళ్లు వేరు. ఆ పొట్టలు వేరు," వీలయినంత వేగంగా భోక్తలు తినిపోతే మంచిదన్నట్టుగా బంగారయ్యగారన్నారు.

'మునసబూ! మాకు మరో బేరం లేపోతే ఈరోజు నీ సంగతి తేల్చీవాళ్లం కాదుటయ్యా. మీ ఆవిడ వడ్డింపు చెయ్యలేక నడ్డివిరిగి చచ్చీదికాదూ...' అన్నట్టుగా ఆయనవైపు అదోలా చూస్తూ కోటేశు ఇకిలించేడు. మొత్తానికి ఆ విధంగా విస్తట్లో పడ్డ అన్నింటినీ కొంత కొంతగా నమిలి నమిలి, కొరికి కొరికి, మింగి మింగి, ఉత్తరాపోశం పట్టీసేరు భోక్తలు. మంత్రాలు కొన్నింటిని కాసేపు కాకరబీకరగా చదివి అయిందనిపించేరు. పెరట్లో కాళ్లు కడుక్కుని తువ్వాళ్లతో మూతులు తుడుచుని వచ్చిన వీళ్లకి తాంబూలాలిచ్చేరు మునసబు దంపతులు. కాళ్లకి దండం పెట్టీసి వాళ్ల చేత కడుగుడు బియ్యం అక్షింతలుగా వేయించుకుని మురిసిపోయేరు.

అప్పటికి మధ్యాహ్నం ఒంటిగంట దాటింది. మునసబుగారింట అరకొర ఆరగింపు చేసి సైకిళ్లెక్కిన



పేట పంతులయ్యలు మెల్లగా ఊరి పొలిమేర దాటేరు. తిన్నది ఎంతయినా కావచ్చు. తిన్న వెంటనే సైకిళ్లు తీసేరు. కొంచెం పక్కలో నొప్పి పెడుతోంది. నిమానుగా తొక్కుతున్నారు.

"ఒరేయ్ కోటిగా మెల్లిగా పోనీరా. నీరసంగా ఉంది," అన్నాడు చిట్టి.

"నాకు మాత్రం లేదేంటి. టైముకి వెళ్లకపోతే విశ్వేసంబాబు వీపు బద్దలు గొడతాడు. పద పద," అంటూ ఫర్రుమని సైకిల్ని ఉరికించేడు కోటేశు. విస్సుడి పేరు వినగానే పక్కలో శూల గాలికెగిరిపోగా సైకిల్ ఫెడళ్లమీద కాళ్ల బలం చూపించేడు చిట్టెయ్య. మరో ముప్పావుగంటసేపు పాట్లుపడ్డాక చోడవరం ఊళ్లోకి వచ్చి పడ్డారిద్దరూను. అన్నదానపువారివీధి చేరుకోడమే మిగిలి ఉంది. ఇద్దరికీ ఒళ్లంతా చెమట్లే. సరిగ్గా ఇదే సమయానికి అక్కడ ఇంటి వసారాలో విశ్వేశ్వరరావు చిందులు తొక్కుతున్నాడు.

"రెండు గంటలు దాటిపోయింది. ఈ వెధలు ఎక్కడ చచ్చారో ఏమో. వెధవలాని వెధవలు. అపర కర్మల వెధవలు," ఘోరంగా తిడుతున్నాడు.

"పోనీండీ. భోక్తల్ని కోంపడితే మనకే పాపం. వచ్చెస్తార్లెండి. ఈపాటికి ఊళ్లో దిగే ఉంటారు," సర్ది చెప్పబోయేడు మంత్ర బ్రేమ్మడయిన గున్నయ్య.

"ఇలా ఉంటుంది బాబూ! మీ బుగతగారి దూకుడు. రోజూ ఇంట్లో పడలేక ఛస్తున్నాను," అంది అప్పటికే వంటలు సిద్ధం చేసిన కామాక్షమ్మ.

"నువ్వు నోరుమూస్తావా. ముష్టి మాట్లాడకు," ఒంటికాలిమీద లేచాడు విశ్వేసుడు.


"ఊరుకో అత్తా. ఎందుకిప్పుడు అదంతాను." విసుగు కలిసిన స్వరంతో అక్కడికి కాస్త దూరంలో కూచుని, కమాండర్ ఏ పని చెబితే ఆ పనిచేయడానికి సిద్ధంగా ఉన్న దేశభక్త జవాన్లా మాట్లాడేడు నారాయణ.

ఈ సంభాషణంతా ఇలా జరుగుతుండగానే వాకిట్లోకి దిగేరు కోటేశు, చిట్టెయ్య. అందరూ 'హమ్మయ్యా...' అనుకున్నారు.

వాస్తవానికి అంతసేపు శరీరాన్ని అలవబెట్టి పేట నుంచి వచ్చినందుకు ఇద్దరు బ్రేమ్మలూ ఎవరేం పెట్టినా తినేద్దామన్నట్టుగా ఉండాలి. ఎవరు ఏవిచ్చినా తాగేద్దామన్నట్టుగానూ ఉండాలి. కానీ, మునసబు గారింట వాళ్ల తిండి ఆకుకి అందక పోకకి పొందక పక్కల్లో పోట్లు పెట్టి కుదగొట్టేస్తోంది. ఒగర్చుకుంటూ నెమ్మదిగా ఇద్దరూ వసారా ముందు భాగాన సైకిళ్లని స్టాండ్లేసి నిలవదీసేరు. అప్పుడిక విశ్వేసుడూ స్నానం చేసి సిద్ధమైపోయేడు.

"సమయం దాటి తగలడుతోంది. త్వరగా కానివ్వండి," భోక్తల్ని తొందరపెట్టేడు.

గున్నయ్య మంత్రాలు అందుకున్నాడు. మడి కట్టుకుని ఉన్న కామాక్షమ్మ అగ్నిహోత్రాన్ని వ్రేల్చింది. స్వాహామంత్రాలు చదివేడు గున్నయ్య. కోటేశు, చిట్టెయ్య స్నానాలు చేసి వచ్చేరు. వాళ్లచేత తంతు నడిపించి కూచోబెట్టారు గున్నయ్య. వడ్డన మొదలైంది. వంటకాలు విస్తట్లో వచ్చిపడుతున్నాయి. కానీ కోటేశు చిట్టెయ్యలకు తిండి మీదికి మనసు వెళ్లడంలేదు. పేటలో తిన్నది ఇంకా కడుపులోనే ఉన్నట్టుంది. తప్ప దన్నట్టుగా పరిష్యం పట్టి మొదలెట్టేరు. నోటికేవన్నా వెళితేనా. కోటేశు వంక చిట్టెయ్య, చిట్టెయ్య వంక కోటేశు చూసుకుంటున్నారు. ఇంతలోనే కామాక్షమ్మ పప్పు తీసుకొచ్చి అన్నం మీద ఒంపింది. కలిపాడేగానీ తినలేక



పోతున్నాడు కోటేశు. పెసరన్నం అతికష్టం మీద అయిందనిపించాక మరి వేటి పైకీ ఇద్దరూ పోలేక పోయేరు. వీళ్ల లాగుడు వ్యవహారం విశ్వేశ్వరరావులో విపరీతమైన అసహనం కలిగించింది.

''అదేంటి ఆ తినడం. సుబ్బరంగా తినండి. భోక్తలెంత బాగా తింటే పితృ దేవతలకంతటి తృప్తి. కానీండి. కానీండి,'' నోరు చేసుకున్నాడు విస్సుడు. భోక్తలు మరో అప్పం తిన్నారు. ఇంకో తిలపిష్టం మింగేరు. కాస్తంత పరవాన్నమూ నోటపెట్టేరు. అంతకు మించి తినలేమన్నారు. పురిషిట్లో మజ్జిగ పోసీమని కామాక్షి ముందు చెయ్యి జాచేరు. ఆమె ఆశ్చర్య పోయింది. నారాయణ కూడా భోక్తల పథ్యం తిండికి విస్మయం పాలయ్యేడు. గున్నయ్య సంగతి సరేసరి.

''ఈ వేళ ఏవొచ్చిందిరా మీకు. ఎప్పుడూ బాగానే తినీవారు కదా. ఇంత నాసిగా తింటే వంటలెలా ఖర్చవుతాయీ,'' దీర్ఘాలు తీసేడు అయోమయంగా గున్నయ్య.

'బాబూ! మేం మరో తద్దినానికి వెళ్లొచ్చేం. ఇది రెండో తిండి,' అని చెప్పలేరు కదా ఈ భోక్తలు. అలా చెబితే వీపు వాచిపోతుంది. కొంపలంటుకుపోతాయి. అందుకే అమాయకంగా ఆయన వంక చూసి వెర్రి నవ్వు నవ్వీసేరు. ఆ నవ్వుకు విశ్వేశ్వరరావు కాకెత్తి పోయేడు. రేగిపోయేడు. పూర్తిగా అదుపు తప్పి పోయేడు.

''ఏరా... నా ఇంటికి వచ్చినప్పుడే మీరు టీబీ పేషంట్లలా తింటార్రా. మా నాన్న తిథినాడే మీరు రిలే నిరాహారదీక్ష చేపడతార్రా. మీరింత తక్కువగా తింటే నా తండ్రి ఆకాశంలో సంవత్సరం పాటు ఏ గడ్డికరిచి బతకాల్రా గాడిదకొడకల్లారా,'' నేత్రాలు ఎర్రగా చేసీసుకుని నిప్పులు చెరిగీసేడు. వాళ్ల మీద కలియ బడిపోయేడు.

ఆ సమయంలో గున్నయ్య విస్సుణ్ని అడ్డుకోలేక అడ్డుకోలేక అడ్డుకున్నాడు. పుణ్యతిథి రసాభాస అయి పోతుందని, వాళ్లు అలిగి వెళ్లిపోతే మరోసారి అన్నీ చేసుకోవాలని బతిమాలేడు. నారాయణ కూడా మావయ్యని ప్రాధేయపడ్డాడు. కామాక్షమ్మ కళ్లనీళ్లు కుమ్ముకుంటూ మొగుడివేపు చూసింది. దీంతో అతగాడు అప్పటికేదో తశ్శాంతి పొందినట్టయి గున్నయ్యను తొందరపెట్టేడు. మిగతా వ్యవహారం పూర్తి చేయించీసేడు. పిండం కాకికి పెట్టీసేడు. తప్పు చేసినవాళ్లలా చిట్టీకోటేశులు నూతి దగ్గరకు పోయి చేతులూ కాళ్లూ కడుక్కుని వసారాలోకొచ్చి నిలబడ్డారు. మటమటలాడుతూనే వాళ్లకి దక్షిణలిచ్చేడు విశ్వేశ్వర రావు. ఇంక బయటికి దయచేయండన్నట్టుగా వారి వేపు చూసేడు. ఆ ముద్దీన సైకిళ్లెక్కి వీళ్లు పేట దిక్కున పోతే బాగుండిపోను. అలా కాలేదు. ఆ సమయంలోనే జడ్డి మాటొకటి ఆడీసేడు కోటేశు.

''ఏంటండీ గాడిదలూ గీడిదలూ అని మాట్లాడేరు. తోటి బ్రేమ్మలం మాకు ఆ మాత్రం గౌరవం ఇవ్వప్పోతే ఎలాగండీ,'' సూరుమానంగా అనీసేడు.

అసలే విస్సుడు కోతిలాగున్నాడు. కోటేశు మాటకి నిప్పు తొక్కినట్టయిపోయేడు.

''ఏంట్రా తద్దినం నాకొడకా. ఏం మాట్లాడుతున్నావ్. పుణ్యానికి నా ఇంటికొచ్చి తిన్నారేంట్రా పుండాకోరుల్లారా. డబ్బుదొబ్బి కార్యం కరకట్టగా చెయ్యకపోతే ఎలారా బిలిబిత్తిలి వెధవల్లారా. ఈ జరుగుబిల్లి విస్సుడు మీ కంటికి విస్సాకారంగా కనిపిస్తున్నాడేం,'' విసవిసలాడిపోయేడు.

ఆ కోపంలోనే వసారా పెణకలోంచి బాణాకర్ర బయటకి లాగీసేడు. దాన్ని చూడగానే కోటేశుకీ పౌరుషం పెరిగింది. చిట్టికి మాత్రం కారింది మూత్రం.

''ఏం కొడతారా,'' అని ఎదురాడాడు కోటేశు.

కోపంతో ఊగిపోతున్న విశ్వేసుడు ఆ మాట ఆలకించేసరికి మరి ఆగలేకపోయేడు.

''కొడ్డం కొని తేవాలేంట్రా చెవలాయీ,'' అంటూ కర్రతో ఒక్కసారిగా కోటేశు డొక్కలోనూ చిట్టెయ్య డొక్కలోనూ కుర్రుపోట్లు ఎడాపెడా పొడిచీసేడు. అసలే బలమైన బాణాకర్ర. ఆ పైన కుర్రుపోట్లు. భోక్తలిద్దరూ ఎంతయినా రెండు తద్దినాల తిళ్లు తిన్న వాళ్లు. అంతే. దెబ్బకి వసారాలోంచి ఒక్క ఉదుటన

వాకిట్లోకొచ్చి పడిపోయారు. ఆ మీదట వాళ్లిద్దరికీ అచ్చం ఒకేలాగ వాంతయింది. ఒకే వైశాల్యంతో వాంత యింది. వాకిలంతా ఖరాబయింది. మునసబుగారింటి గారెలు, జరుగుబిల్లి వారింటి క్షీరాన్నం మొగు మొత్తంగా కిలం కొట్టేసింది. వమనం భారీగా కావడంతో ప్రాణాలు పోయినట్టయిపోయిన బ్రేమ్మ లిద్దరూ వాకిట్లోనే వెల్లకిలా పడిపోయేరు. అలా కదల కుండా కొన్నిక్షణాలు ఉండిపోయేరు. గున్నయ్యకి ఏమీ పాలుపోలేదు.

"అయ్యో, వాళ్లను చంపేస్తారా ఏంటి. ఖూనీ కేసు అయిపోతుంది. నన్ను ప్రధానసాక్ష్యంగా వేసి మిమ్మల్ని నెంబర్‌వన్ ముద్దాయి చేస్తారు సుమా," ఇలా పలుకుతూనే విశ్వేసుడి చేతిలో కఱ్ఱలాక్కో గలిగేడు.

ఈలోగా ఇరుగుపొరుగుంతా దౌడాయింపుతో అక్కడికి చేరీసేరు. కోటేశు ముఖం కడిగించేరు. చిట్టెయ్యకయితే స్నానమే చేయించవలసి వచ్చింది. నారాయణ, కామాక్షమ్మ కలిసి విశ్వేసుడి రెక్కలు కలియగట్టి ఇంట్లోపలికి తెచ్చి పారేసేరు. వాకిలి కడుక్కున్నారు. కొంతసేపయ్యేక తేటపడ్డ భోక్తలకి సైకిళ్లిచ్చి పొమ్మనమన్నారు గున్నయ్య. విస్సుడి సంగతి తెలిసున్నదే కాబట్టి చుట్టుపక్కవాళ్లూ తమ తమ నెలవుకు పోనేపోయేరు. క్షణాల్లోనే అక్కడ నిశ్శబ్దం రాజ్యమేలింది.

జరిగినదానికి చింతపడుతూ మిగిలిపోయిన వంటలన్నింటినీ వంటింట్లో తిన్నెమీద పేరుస్తోంది కామాక్షి. అత్తయ్యకి పనిలో సాయం చేస్తున్నాడు నారాయణ. వంటగది ఆగ్నేయంలో ఉంది. అది వీధిలోకి పొడుచుకుని వచ్చినట్టుంటుంది. అందుకే సైకిళ్లను నడిపించుకుంటూ పడుతూ లేస్తూ భారంగా వెళుతున్న భోక్తల మాటలు వినపడుతున్నాయి.

"ఇదెంత ఘోరమో చూడ్రా. మన బ్రేమ్మలే మనల్ని కొట్టీడం ఏంట్రా. తప్పిజారి తగలకూడని చోట తగిల్తే చచ్చిపోదుం కదరా," ఎగసిపడుతున్న కన్నీటిని తుడుచుకుంటూ అన్నాడు కోటేశు.

"రెండు తిథులూ సాటివారివేకదా అక్కర తీరుద్దా మని అనీసుకున్నాను. మనుషులు కుదరక ఏ ఇంటి వారూ బాధపడకూడదని అనుకున్నాను. రుణబాధ ఎక్కువగా ఉంది గనక కొన్ని బాకీలయినా రెండు దక్షిణలతోనూ తీరుద్దామనీ ఆశపడ్డాను. జరుగుబిల్లి వారింట ఇంత సత్కారం జరుగుతుందని ఊహించ లేదురా. గట్టిగా పొడిచీసేడ్రా డొక్కలోను," కోటేశుకంటే హెచ్చుగా బాధపడుతూ గగ్గోలుగా అన్నాడు చిట్టెయ్య.

వంటింట్లోంచి ఆ మాటలు ఆలకించిన కామాక్షమ్మ కదిలిపోయింది. చలించిపోయింది. ఆర్ద్రమైపోయింది. ఆమె కళ్లు ధారాపాతంగా వర్షించడం మొదలెట్టేయి. మెల్లగా నేత్రాలొత్తుకుంటూనే నారాయణ వైపు తిరిగి,

"ఏం మనిషిరా మీ మావయ్య. భోక్తలు వాంతి చేసుకుంటే తద్దినం పెట్టినట్టుట్రా. అయినా ఆ కోపా లేంట్రా. ఆ కొట్టుకోడాలేంట్రా. పాపాన పడిపోడానికి గానీ," వాపోయింది. వెనువెంటనే ఏమనుకుందో ఏమో, గబగబా సందుకా పెట్టి తీసింది. అందులోంచి కరకరలాడే కొత్త రూపాయి నోట్ల దొంతి చప్పున బయటకి లాగింది. అవి ఎన్నున్నాయో తెలీదు. ఆవిడ లెక్కబెట్టాలేదు.

"పాపం. డబ్బు అవసరం ఉన్నట్టుంది భోక్తలకి. ఇవి ఇచ్చీసి వాళ్ల కాళ్లకి దండం పెట్టీసిరా. మావయ్య చేసిన పాపం కొంతలో కొంతయినా తగ్గుతుంది," కన్నీరు పెల్లుబుకుతుండగా రూపాయి నోట్లు నారాయణ చేతికిచ్చింది.

అత్తయ్య ఇచ్చిన డబ్బు అందుకున్నాడా పిల్లాడు. ఆ క్షణంలో ఆ అబ్బాయికి అనిపించింది. అత్తయ్య పాదాలకి నుదురు తాకించి నమస్కరించా లని...! ఇంతా చేసీసి ఏమీ ఎరగనట్టుగా మూలగదిలో నారాయణతీర్థుల తరంగాలు పాడుకుంటున్న మావయ్యను పట్టుకుని అతగాడి డొక్కలో బాణా కఱ్ఱతో కసాబిసా కుఱ్ఱపోట్లు పొడిచీయాలని...!!

*కథ 2019*

# ఒక అసంకలిత దుఃఖం

## బాలసుధాకర మౌళి

తలపైన ఆకాశం వున్నట్టు
కాళ్లకింద వొక ఆకాశముంటే
అనే ఆశ నన్ను మభ్యపెడుతుంది
కొర్ని భూమిని కావలించుకుని ఎన్నాళ్లేడుస్తానూ

రాత్రి తప్పిపోయిన మేకపిల్ల కోసం
మేఘాల తుప్పలను మునకాల కర్రతో
కదుపుతున్నాడు గొల్ల ఎర్రయ్య

చిటారు కొమ్మన కూర్చున్న
తీతువుపిట్టలు రెండు
రాబోయే ఉత్పాతం గురించి
తీవ్రంగా చర్చిస్తున్నాయి

కొండకి అభిముఖంగా నిల్చుని
అట్టే కొండనే చూస్తూ
కొండకి ఈ సాయంత్రానికి
వీడ్కోలు చెప్పి వచ్చేసాను

అన్నం గింజలు నాటినప్పుడు లేని ఆకలి
అన్నం గింజలు అమ్ముడైపోయినప్పుడే
రోజులు తరబడి రాత్రీపగలూ ఆకలి ఆకలి

గాలిలో రివ్వురివ్వున
ఎగిరిపోతున్న పిచ్చుక
విస్థాపనకు గురౌతున్న
వూళ్లపైన వొక్కో ఈకను రాల్చుతుంది

ఎక్కడ నుంచో పిట్ట అరుపు వినిపిస్తుంది
వలస పాటని తెరలు తెరలుగా
మోసుకొస్తున్నట్టు వొకటే సలపరింత

బీళ్ల మీదుగా
అదేపనిగా కొంగల బారు ఎగురుతుంది

వలస వెళ్లినవాళ్లకు అన్నం గింజలను
మోసుకుపోవాలనే తృష్ణ కాబోలు

ఎవరూలేని ఇంటివైపు వూరివైపు
ఎందుకు చూడాలో ఏమో
లోపల గూడుకట్టిన గాయం
రక్తాన్ని స్రవిస్తూనే వుంది

ఎవరున్నారు? ఎవరూ లేరు.
వూరు దిక్కు చూసాను
వెళ్లాలనిపిస్తుంది వెళ్లలేకపోతున్నాను

చెమ్మ ఆరిన తర్వాత
ఎండిన కట్టెలా వుంది వూరు
కదిపితే ఎక్కడ దుఃఖం
చిమ్ముతుందేమోనని భయం
ఇప్పుడే ఇంకా వూరిలోకొచ్చాను

అక్కడుండలేక ఇక్కడికొస్తాను
ఇక్కడ నుంచి తోసేస్తే ఇంకెక్కడికెళ్లను
ఇది నా స్థావరప్రదేశం నా ఇల్లు
నన్ను తడితడిగా మొలకెత్తించే నా మోహకేంద్రం
దీని చుట్టూ నేను పరిభ్రమిస్తాను
దీని క్షితిజరేఖ మీద నేను చక్కెర్లు కొడతాను
ఒకేఒక్క కోరిక తీరుతుందో తీరదో
మహా సంశయంలో కొట్టుమిట్టాడుతున్నాను
నీ ముందు వేలకు వేలు సంవత్సరాలు
అలా వుండిపోమన్నా వుండిపోగలను
పుట్టగట్టి జడలు పెంచుకుని
ఇక్కడే నీ ముందే సమాధి అవుతాను

మట్టి మీద కూర్చుని మౌనంగా
అక్షరాలు దిద్దటం మొదలుపెట్టాలనుంది



*బాలసుధాకర మౌళి అతి తక్కువ వయసులో ఇప్పటికే ఆరు కవితాసంపుటాలు ప్రచురించిన కవి. విరివిగా రాస్తున్న అతికొద్దిమంది కవుల్లో ఒకరు. వీరి కవితాసంపుటికి 2019లో కేంద్ర సాహిత్య అకాడెమి యువ పురస్కారం లభించింది. విజయనగరం జిల్లా గర్భాంలో జిల్లా పరిషత్ ఉపాధ్యాయులు.*

జ్ఞాపకాలు

❋ ౨. జగన్నాథశర్మ

# మృదంగఫల ముచ్చట్లు

పూడిపెద్ది వారిది నాలుగిళ్ల చావిడి. ఇటు ఒకే వరుసలో ఇళ్లుండేవి. అటు పెద్ద చావిడీ ఉండేది. మొదటి ఇంటిలో మేము ఉండేవారం. ఆఖరింట్లో పూడిపెద్దివారు ఉండేవారు. రెండు, మూడు ఇళ్లలో ఓ కోర్టు గుమాస్తా, సొసైటీ గుమాస్తా ఉండేవారు. అన్ని కుటుంబాల్లోనూ అరడజను మందికి పైగా పిల్లలు ఉండేవారు. చావిడీ గోల ఉండేది.

పొద్దున పిల్లలు స్నానాలు చేస్తూ ఉంటే... హాస్టల్లా ఉండేది. సెలవుల్లో పిల్లల అల్లరిని తట్టుకోవడం కష్టంగా ఉండేది. తల్లిదండ్రుల మాట ఏ ఒక్కరూ వినేవారుకాదు. ఏడిపించేవారు వారిని. ఆ మూకను అంతో ఇంతో నియంత్రించగలిగేది మా నాన్నగారొక్కరే! ఆయన గట్టిగా కేకలేస్తే అంతా నిశ్శబ్దమయ్యేవారు. చెప్పిన పని చేసేవారు.

నాన్న పనసపొట్టు కొట్టినా, పనసతొనలు ఒలిచినా పిల్లలంతా ఇంతింత గిన్నెలు పట్టుకుని అతని చుట్టూ కూర్చునేవారు. ఆ గిన్నెలతో పొట్టూ, తొనలూ పట్టుకుపోయేవారు. నలుగురికీ నాలుగు పంచడం అంటే నాన్నగారికి మహాసరదా.

మా ఇంట్లో పనసపొట్టు కొట్టడానికి పనస పీటా, పనస కత్తీ, నూనెగిన్నె ప్రత్యేకంగా ఉండేవి. ఆ మూడింటినీ అమ్మ ఓ చిరిగిన దుప్పటిలో చుట్టి పెట్టేది. వేసవిరోజుల్లో నాన్న పనసకాయ కొట్టడం చూడ ముచ్చటగా ఉండేది. అలాగే పనసపండు ఒలిచి, ఆయన తొనలు తీయడం గమ్మత్తుగా ఉండేది.

ఆ రోజుల్లో నాలుగైదు రూపాయలకి పెద్ద పనసకాయను కొనేవాడు నాన్న. భుజమ్మీద పనస



కాయ పెట్టుకుని, దానిమీద ఉత్తరీయాన్ని కప్పి మరీ ఇంటికి తీసుకొచ్చేవాడు. పనసకాయ కోసం పొద్దునే చెరువుగట్టుమీద కాపలా కాసేవారాయన. పనస కాయలు అమ్మేటందుకు, వాటిని తీసుకుని ఆ గట్టు మీది నుంచే మార్కెట్‌కి వెళ్లేవారు కోయలు. వారిని అడ్డుకునేవాడు నాన్న. మార్కెట్టులో ఆరేడు రూపాయ లకి దొరికే పనసకాయని, గట్టుమీద నాలుగైదు రూపాయలకి కొని తెచ్చేవాడు. పనసకాయను మోయడంలో ఆయాసపడేవాడు. చెమటలు పట్టే వాడు. ఇంటికొచ్చి, అమ్మ కాఫీ ఇస్తే తాగి, సేదదీరి, పనసపొట్టు కొట్టడం ప్రారంభించేవాడు. ముందు చిరిగిన దుప్పటిని కింద పరిచేవాడు. దానిమీద పనస పీటని తిరగేసి పెట్టేవాడు. పీటంతా చిందువందుగా ఉండేది. దానిమీద పనసకాయపెట్టి, వెళ్లి పనసకత్తిని పదును పట్టి వచ్చేవాడు. దానికి నూనెరాసి, పెచ్చులు పెచ్చులుగా పనసను చెక్కేవాడు. కత్తికీ, చేతికి అంటిన జిగురును నూనె రాసుకుని తొలగించేవాడు. ముళ్లులాంటి పై పొరను తీసిన తర్వాత, గుజ్జులాంటి పనస లోపలి భాగాన్ని చిన్నచిన్న ముక్కలుగా కొట్టి పోగులు పెట్టేవాడు. ఈ పోగు మాది, ఇది పూడిపెద్ది వారిది, ఇది మీది, ఇది మీదంటూ పిల్లలకు చెప్పే వాడు. ముందు మా ముక్కలని పొట్టు కొట్టేవాడు. పువ్వులా మెత్తగా పొట్టు రావాలి. వస్తే అమ్మని కేకేసి, తీసుకెళ్లు అనేవాడు. అమ్మ వచ్చి, తీసుకొని వెళ్తుంటే...

"ఇదిగో! ఈ రోజు ఆవపెట్టి వండే! గుమ్మడి ఒడియాలు కంటే... పొట్టొడియాలు ఉంటే వెయ్యి. బాగుంటుం," దనేవాడు. సరే అనేది అమ్మ.

పూడిపెద్ది వారిపోగు సిద్ధమయ్యే సమయానికి, ఆవిడ కాఫీ పట్టుకుని వచ్చి, ముందు కాఫీ తాగురా తమ్ముడూ! తర్వాత పొట్టు కొడుదూగాని అనేది. దగ్గరగా కూర్చుని మరీ పొట్టు కొట్టించుకునేది. పిల్లలు అక్కడ సిద్ధంగా ఉన్నా, తానే పొట్టు తీసుకుని వెళ్లాలి.

వెళ్తూ వెళ్తూ... "ఒకటి మాత్రం నిజంరా తమ్ముడూ! పనసపొట్టు కొట్టాలంటే నువ్వే కొట్టాలిరా! మెత్తగా మందారంలా ఎలా ఉందో చూడు," అనేది. పనస పొట్టు పట్టుకుని మురిసిపోయేది.



తర్వాత కోర్టు గుమాస్తాగారి వంతు కొట్టేవాడు నాన్న. ఆ తర్వాత సొసైటీ గుమాస్తాగారి వంతు కొట్టేవాడు. ఎవరి వంతు కొడితే వారొచ్చి నాన్నకి కాఫీ ఇచ్చేవారు. నాన్న పనసపొట్టు కొట్టినరోజు నాలుగు సార్లు కాఫీ తాగేవాడు. అలసి, చెమటలు పట్టి, స్నానం చేసినట్టుండేవాడు. ఇంత కష్టమూ అమ్మ కూర వడ్డించిన మరుక్షణం మరచిపోయేవాడు. అన్నంలో ఆవపెట్టిన పనసకాయ కూరను తింటూ స్వర్గానికి బెత్తెడు దూరంలో ఉన్నట్టుగా ఫీలయ్యేవాడు.

"కాయ తెచ్చారు. కొట్టారు. బాగానే ఉందిగాని, వాళ్లకీ వీళ్లకీ కొట్టి మరీ ఎందుకివ్వడం? ఎవరి వంతును వారు కొట్టుకోమనండి," అనేది అమ్మ.

"పోనీలేవే! మనఁవేఁవైనా మణులిస్తున్నావాఁ? మాణిక్యాలిస్తున్నావాఁ? పనసపొట్టే కదా! తీసుకెళ్లనీ," అనేవారు. "పొట్టు మిగిలితే రేపు పప్పుకూర చెయ్యవే! చల్లమిరపకాయలు వేయించిపెట్టు," అనేవారు. సరే అనేది అమ్మ. సన్నగా నవ్వుకునేది.

నాన్నకి పనసకాయేకాదు, పనసపండు అన్నా చాలా ఇష్టం. పనసపండు కూడా చెరువుగట్టుకి వెళ్లి, తక్కువ ధరకు కొని తెచ్చేవారు. తొనలు తీసి, వాటాలు వేసి మరీ పంచేవారు. పనసపండు కోస్తూ ఉంటే... చావిడంతా ఘుమఘుమలాడిపోయేది. తేనెలో ముంచి పనస తొనలు పిల్లలకి తినిపించే

వారు. మరీ ఎక్కువగాపెట్టకురా తమ్ముడూ! అజీర్తి చేస్తుందేమో అని పూడిపెద్ది వారావిడ అంటే... పనసతొనలు అజీర్తి చెయ్యవే అక్కా! అజీర్తిని పోగొడతాయనేవాడు నాన్న. పెద్దపేగులో ఎలాంటి కురుపులూ రాకుండా కాపాడతాయనేవాడు.

ఆడుకునే పిల్లలు మీరు! మీ ఎముకులు గట్టి పడాలంటే పనసతొనలు తినాలి. తింటే గట్టిపడతాయనేవాడు పిల్లలతో. అస్మా కూడా రాదనేవాడు. కోర్టు గుమాస్తాగారొచ్చి, నేను తినొచ్చా? నాకు చక్కెరవ్యాధి అంటే... బ్రహ్మాండంగా తినొచ్చు. మీలాంటివాళ్లే తినాలి. తింటే డయాబెటిస్ తగ్గుతుంది అనేవాడు నాన్న. గుండెపోటు కూడా తగ్గుతుంది అని చెప్పేవాడు. సొసైటీ గుమాస్తాగారొచ్చి తడుము కుంటుంటే.... నాలుగుతొనలు తినండయ్యా! మీ కంటిచూపు మెరుగుపడుందనేవాడు నాన్న. ఆయనకి ప్రత్యేకంగా మంచి మంచి తొనలు ఎంచిమరీ ఇచ్చేవాడు. పైల్స్ కూడా పోతాయనేవాడు. రక్తహీనత కూడా పోతుందనేవాడు.

ఇవన్నీ నాన్నకి ఎలా తెలుసు అంటే... ప్రభల డాక్టర్‌గారు అని ఓ ఆయుర్వేద డాక్టర్ గారుండేవారు. ఆయనా నాన్నా మంచి స్నేహితులు. వారి దగ్గర నాన్న ఇవన్నీ తెలుసుకుని ఉంటారు. నానా మాటల్లో నాన్న. అలాగే పూడిపెద్దివారి పెద్దమ్మాయికి సిజేరియన్ అయింది. ఆ అమ్మాయికి కూడా నాన్న లాగే పనసపండంటే చాలా ఇష్టం. తొనల కోసం పరిగెత్తుకుని వస్తే... వద్దమ్మా! ఆపరేషన్ అయింది కదా! తినొద్దు! లేనిపోని సమస్యలు. కొద్దికాలం ఆగు! తర్వాత రెచ్చిపోదుగాని అనేవారు. రక్త సమస్యలు ఉన్నవారు కూడా పనసపండుని తినొద్దనేవారు.

నాలుగేళ్లు పూడిపెద్దివారి చావిడీలోనే అద్దెకు ఉన్నాం. ఇంటికి పాతిక రూపాయలు అద్దె చెల్లించే వాళ్లం. తర్వాత ఆవిడ అద్దె పెంచమన్నది. ఈ ఏడాది కష్టం! వచ్చే ఏడాది పెంచుతానన్నాడు నాన్న. ఒప్పుకోలేదావిడ. ఇల్లు ఖాళీ చెయ్యమంది. కంచర వీధిలో ఆ ఇల్లు ఖాళీ చేసేశాం. వేమకోటివారి వీధికి వెళ్లిపోయాం. రెండెడ్ల బండిలో సామానంతా సర్దారు నాన్న. అయితే ఆ సామానుతోపాటు చిరిగిన దుప్పటిలో చుట్టిన పనసకత్తి, పీటా, నూనె గిన్నెని మాత్రం అందులో... బండిలో పెట్టలేదు నాన్న. చేత్తో పట్టుకుని ముందు నడిచారు.

మొన్నటివరకూ రాయ్‌పూర్‌లో మా అన్నగారింటిలో ఆ కత్తీ, పీటా, నూనెగిన్నె... భద్రంగా ఉండేవట! మొన్న వారూ పోవడంతో అవీ పోయాయని తెలిసింది.


(జ్యోతిష్యరత్న)
శ్రీధర్ గురూజీ గారు

సెల్ : (+91)83281 86500
(+91)76618 40946

JMR



జ్యోతిష్యాలయం
(Astrologer)



విద్య, ఉద్యోగం, ప్రేమ, పెళ్ళి, వ్యాపారం, వ్యవసాయం, రియల్ ఎస్టేట్, రాజకీయం, కోర్టు సమస్యలు, ఒత్తిడి, ఆరోగ్య సమస్యలు, సంతానం లేకపోవడం, మనశ్శాంతి, లక్ష్మీ శాంతి, విడాకులు, శత్రుభయం, భార్య భర్తల మధ్య గొడవలు రావడం, నమ్మిన వ్యక్తులు దూరం కావడం లేదా మోసం చేయడం.

ఎటువంటి సమస్యలకైన 100% పరిష్కారం చేయబడును.


WWW.TECHINSURANCEINC.COM
YOUR EMPLOYEES HEALTH
OUR PROMISE
HEALTH INSURANCE FOR IT COMPANIES
BUSINESS INSURANCE
VISITORS INSURANCE
MURALI TALLURI
FOUNDER
+1 (512) 917 - 8686
murali@techinsuranceinc.com
TECH INSURANCE
AGENCY
EMPLOYEE BENEFITS & BUSINESS INSURANCE
(512) 917-8686
Fax:1-512-829-3488
Contact us:3000 Polar Ln, Unit#802
Cedar Park ,TX,78613



జలపతి & శ్రీ అట్లూరి

# తెలుగు సినిమా చూపు ఉత్తరాంధ్ర వైపు!

తెలుగు సినిమా కథల్లో వైవిధ్యం తక్కువే. కానీ గతంతో పోల్చితే ఇప్పుడు నటీనటులు మాట్లాడే భాష, యాసలో చాలా మార్పు వచ్చింది. యాసలతో పాటు వివిధ ప్రాంతాల నేపథ్యంగా సినిమాలు తీయడం కూడా ఎక్కువైంది. ఒకప్పుడు రాయలసీమ ఫ్యాక్షన్ కథలు ఎక్కువగా వచ్చాయి.

ఇటీవల తెలంగాణ ప్రాంత కథలు, తెలంగాణ యాస మెయిన్ స్ట్రీమ్‌లోకి వచ్చింది. చిరంజీవి, బాలకృష్ణ, మహేష్‌బాబు, పవన్‌కళ్యాణ్, ఎన్టీఆర్, అల్లు అర్జున్ మొదలుకొని నాని వరకు అందరూ తెలంగాణ యాసలో డైలాగులు చెప్పారు ఇటీవల. సినిమాలు కూడా వరంగల్, ఖమ్మం, ఆదిలాబాదు, కరీంనగర్, నిజామాబాద్, బాన్సువాడ... ఇలా ఇంటీరియర్ తెలంగాణ నేపథ్యంగా రూపొందడం సాధారణం అయిపోయింది.

మెల్లగా ఇప్పుడు తెలంగాణ నుంచి ఉత్తరాంధ్ర వైపు తెలుగు కథలు మళ్లుతున్నాయి.

పెద్ద హీరోల మసాలా తెలుగు సినిమాలు రెగ్యులర్ పద్ధతిలోనే రూపొందుతున్నాయి. కానీ కొత్త తరం దర్శకులు మాత్రం తమ కథలకు భిన్నమైన నేపథ్యాలు, ఆ నేపథ్యానికి తగ్గట్లుగా కథానాయకులు మాట్లాడాలని చూస్తున్నారు. రాబోయే రోజుల్లో ఉత్తరాంధ్ర ట్రెండ్ ప్రధానం కానుంది. వైజాగ్ నగర నేపథ్యంగా అనేక సినిమాలు వచ్చాయి, వస్తున్నాయి, వస్తాయి. కానీ విజయనగరం, శ్రీకాకుళం వంటి ప్రాంతాల్లో, ఉత్తరాంధ్ర గ్రామీణ కథలను తీయడం అనేది ఇప్పుడు కొత్త ట్రెండ్.

### *సీకాకులం సిత్రాలు!*

ఒకప్పుడు ఒక ప్రాంతం నేపథ్యంగా పెద్ద హీరోలతో సినిమా తీయాలంటే చాలా ఇబ్బందులు ఉండేవి. ముఖ్యంగా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో హీరోలు, హీరోయిన్లు, దర్శకులు, ఇతర నటీనటులు, సిబ్బంది ఉండేందుకు సౌకర్యాలు ఉండేవి కావు. దానికితోడు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు షూటింగ్ చూడడం కోసం ఎగబడడం, సెల్ ఫోన్‌లో షూటింగ్ దృశ్యాలు చిత్రీకరించడం అనే సమస్యల కారణంగా అలాంటి కథల జోలికి ఎక్కువ వెళ్లేవారు కాదు.

కానీ ఇప్పుడు అందుబాటులోకి వచ్చిన సాంకేతికత కారణంగా ఏ ప్రాంతం నేపథ్యం అయినా హైదరాబాద్‌లో ఉన్న స్టూడియోలోనే చిత్రీకరించొచ్చు. స్టూడియోలో గ్రీన్ మ్యాట్, బ్లూ మ్యాట్లు వేసి, సెట్లు



వేసి భారీగా తీయొచ్చు. ఆ తర్వాత కథకు తగ్గ ప్రాంతాల విజువల్స్‌ని విజువల్ ఎఫెక్ట్స్ ద్వారా జత పర్చొచ్చు. దాంతో, ఇప్పుడు పెద్ద హీరోల పని సులువు అయింది. ఎలాంటి బ్యాక్ డ్రాప్‌లో కథకైనా రెడీ అంటున్నారు.

అందుకే, ఇప్పుడు వరుసపెట్టి శ్రీకాకుళం, విజయనగరం వంటి మారుమూల ప్రాంతాల నేపథ్యంగా సినిమాలు తీసేందుకు దర్శక, నిర్మాతలు సిద్ధమయ్యారు. ఇప్పటికే అర డజన్ చిత్రాలు షూటింగ్ దశలో ఉన్నాయి.

**రామ్‌చరణ్ మూవీ**


బడా సినిమాల నుంచి ఓ మోస్తరు బడ్జెట్ చిత్రాల వరకు చాలా సినిమాల్లో ఉత్తరాంధ్ర కనిపించబోతోంది. రామ్‌చరణ్ కొత్త చిత్రం ఒక ఉదాహరణ. బుచ్చిబాబు దర్శకత్వంలో రామ్‌చరణ్ నటించనున్నారు. గ్రామీణ నేపథ్యంలో సాగే స్పోర్ట్స్ డ్రామా ఇది. ఉత్తరాంధ్రలోని ఓ సముద్రతీర గ్రామంలో ఈ సినిమా కథ మొత్తం నడుస్తుంది. ఇందులో రామ్‌చరణ్ పూర్తిస్థాయిలో ఉత్తరాంధ్ర యాసలో మాట్లాడబోతున్నాడు. ఇక మిగతా నటీనటుల కోసం ఏకంగా విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల్లో ప్రత్యేకంగా ఆడిషన్స్ కూడా నిర్వహించాడు దర్శకుడు బుచ్చిబాబు.

ఈ దర్శకుడి మొదటి చిత్రం ఉప్పెన. ఆ చిత్రం కాకినాడ, ఉప్పాడ నేపథ్యంగా సాగింది. రామ్‌చరణ్ మూవీ ఉత్తరాంధ్ర తీరప్రాంత కథ. రామ్‌చరణ్‌కు యాసలో డైలాగులు చెప్పడం కొత్త కాదు. గ్రామీణ నేపథ్యం అస్సలు కొత్త కాదు. రంగస్థలం సినిమాలో చరణ్ విశ్వరూపం చూశాం మనమంతా. అందులో గోదావరి జిల్లా యాసలో డైలాగ్‌లు అదరగొట్టాడు. అలాగే ఆర్ఆర్ఆర్‌లో కూడా అల్లూరి సీతారామరాజు పాత్రలో అదే యాసలో మాట్లాడాడు. ఇప్పుడు ప్రత్యేకంగా ఉత్తరాంధ్ర యాసలో మాట్లాడబోతున్నాడు.

**తండేల్**

నాగచైతన్య ఇప్పటికే ఉత్తరాంధ్ర యాస నేర్చుకున్నాడు. శీకాకుళం యాసలో దుల్లగొట్టేస్తున్నాడు. ఇదంతా తండేల్ సినిమా కోసమే. చందు మొండేటి దర్శకత్వంలో తండేల్ అనే సినిమా చేస్తున్నాడు నాగచైతన్య. ఇది కూడా ఉత్తరాంధ్రలోని సముద్ర తీరం వెంబడి ఉన్న ఓ గ్రామంలో జరిగే కథ. దీని కోసం ప్రత్యేకంగా యాస నేర్చుకున్నాడు చైతూ. ఎన్నో పదాలకు అర్థాలు తెలుసుకున్నాడు. ఇప్పుడు షూటింగ్‌లో అవలీలగా సీకాకుళం యాస మాట్లాడేస్తున్నాడు.

ఇందులో అతను మత్స్యకారుడి పాత్రలో కనిపించబోతున్నాడు. హీరో చేపలు పట్టేందుకు పడవ ఎక్కి... అరేబియా సముద్రంలోకి వెళ్లి అక్కడ అనుకోకుండా పాకిస్తాన్ సముద్ర జలాల్లోకి ప్రవేశిస్తాడు. దీంతో అతడ్ని పాక్ తీర గస్తీదళం అరెస్ట్ చేసి జైల్లో పెడుతుంది. ఆ తర్వాత అతన్ని విడిపించేందుకు అతని ప్రియురాలు పడే తపన ఈ సినిమా. చైతన్య,








సాయిపల్లవి ఇద్దరూ ఈ సినిమాలో ఉత్తరాంధ్ర యాసలో మాట్లాడతారు. నాగచైతన్య యాస ఆల్రెడీ బయటికొచ్చింది. సాయిపల్లవి టాలెంట్ ఇంకా బయటకురాలేదు. ఇప్పటికే తెలంగాణ యాసతో దంచికొట్టిన ఈ పిల్ల, శ్రీకాకుళం యాసపై కూడా తనదైన మార్క్ చూపించబోతోంది.

**మట్కా**

ఈ రెండు సినిమాలతో పాటు వరుణ్‌తేజ్ నటిస్తున్న మట్కా కూడా ఉత్తరాంధ్ర నేపథ్యంలోనే వస్తోంది. మట్కా సినిమా విశాఖ, విజయనగరం నేపథ్యంలో పీరియాడిక్ మూవీగా రాబోతోంది. 1958-80 మధ్యకాలంలో విశాఖ చుట్టుపక్కల జరిగిన కథతో ఈ సినిమా వస్తోంది. ఇందులో వరుణ్‌తేజ్ నాలుగు వైవిధ్యమైన అవతారాల్లో కనిపించడమే కాదు, ఉత్తరాంధ్ర యాసలో మాట్లాడబోతున్నాడు కూడా. ఇప్పటికే పలు సినిమాల్లో తెలంగాణ యాసలో మాట్లాడిన వరుణ్‌తేజ్, మట్కా కోసం ఉత్తరాంధ్ర యాసపై పట్టు సాధించే పనిలో బిజీగా ఉన్నాడు.

**అనుష్క మూవీ**

ఈ సినిమాలతో పాటు అనుష్క, క్రిష్ కలయికలో రూపొందుతోన్న మూవీ కూడా శ్రీకాకుళం నేపథ్యంలో రాబోతోంది. ఓ నవల ఆధారంగా ఈ సినిమా వస్తోందనే టాక్ నడుస్తోంది. ఈ సినిమాలో అనుష్కతో పాటు చాలా పాత్రలు ఉత్తరాంధ్ర యాసలో మాట్లాడబోతున్నాయి. దీనికోసం క్రిష్, ప్రత్యేకంగా ఉత్తరాంధ్రకు చెందిన ఓ ఉపాధ్యాయురాల్ని అనుష్క కోసం నియమించాడట. ప్రధానంగా ఈ సినిమా కథ బరంపురం, ఇచ్చాపురం, పలాసల్లో జరుగుతుందట.

**శివ నిర్వాణ చిత్రం**

ఎక్కువగా విశాఖపట్నం నేపథ్యంగా సినిమాలు తీసే దర్శకుడు ఎవరు అంటే శివ నిర్వాణ అనే చెప్పాలి. అక్కడే పుట్టి పెరిగిన శివ నిర్వాణ తన తొలి చిత్రం నిన్ను కోరి, ఆ తర్వాత మజిలీకి కూడా విశాఖ నేపథ్యాన్ని ఎంచుకున్నాడు. అయితే, ఇటీవల విజయ్ దేవరకొండ, సమంతతో తీసిన ఖుషి చిత్రానికి కాకినాడ, హైదరాబాద్, కాశ్మీర్ నేపథ్యాలు అయ్యాయి. తదుపరి చిత్రం ఉత్తరాంధ్రలోనే అని ఇప్పటికే ప్రకటించారు శివ నిర్వాణ. ఈసారి విశాఖపట్నంలో కాకుండా ఉత్తరాంధ్రలోని ఇతర చిన్న పట్టణాల నేపథ్యంగా తన కథ ఉంటుంది అని హింట్ ఇచ్చారు.

ఇలా తెలుగుతెరపై ఉత్తరాంధ్ర ప్రాధాన్యం పెరుగుతోంది. మొన్నటివరకు రాయలసీమ, గోదావరి, తెలంగాణ కథలు నడిచాయి. ఇక రాబోయే రోజుల్లో ఉత్తరాంధ్ర కథలు తెలుగు ప్రేక్షకుల్ని పలకరించబోతున్నాయి.

www.digitaltimes.co

# What's Next For You?

**Leverage Our Digital Marketing Expertise for Your Business Evolution With The times**

- Content Marketing
- Position 0 & Next Gen SEO
- Lead Gen to Door Knocks
- E-commerce Multiplication

Google Partner

facebook for business

Microsoft Gold Partner

DIGITAL TIMES

Encinitas, USA; Hyderabad & Bangalore, India | hello@digitaltimes.co
**+91 98480 16666 +1 424-253-0800**

# WE ARE LOOKING for FRANCHISEE PARTNERS

CURIE LEARNING
*learning with the leader ...*



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

## OTHER LOCATIONS

| | |
|---|---|
| Gainesville - VA | gainesville.va@curielearning.com |
| Ellicott City - MD | ellicottcity.md@curielearning.com |
| German Town - MD | germantown.md@curielearning.com |
| Edison - NJ | edison.nj@curielearning.com |
| Exton - PA | exton.pa@curielearning.com |
| Cumming - GA | curie.atlanta@gmail.com |
| Frisco - TX | frisco.tx@curielearning.com |
| Troy - MI | troy.mi@curielearning.com |
| Plymouth - MN | plymouth.mn@curielearning.com |
| Richmond - VA | richmond.va@curielearning.com |
| Apex - NC | apexcurie@gmail.com |
| Sunnyvale - CA | sunnyvale.ca@curielearning.com |

To know more about franchisee opportunity write to :

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com

**One stop solution for your child's academic needs...**